# లాలిస్తే బిడ్డలు – పూజిస్తే దేవుళ్ళు

- ఆచార్య ఎక్కిరాల భరద్వాజ

మనకందరికీ బిడ్డలంటే ఉత్సాహం, వాత్సల్యం, ప్రేమ. బిడ్డలకు బుద్ధి వృద్ధి కానంతవరకు కామక్రోధాదులు కలుగవు. వారికోపం క్షణికం. వారి దుఃఖం క్షణికం. ఒక నిముషంలో ఏడుపు. ఇంకో నిముషానికి ఆనందం. ఏదీ దీర్ఘంగా వుండదు. కాని మనకో? శోకంగాని, క్రోధంగాని కలిగిందంటే మనకు ఆయువున్నంత వరకూ ఉంటుంది. ద్వేషమూ అంతే. అది వేళ్ళుతొక్కి మహావృక్షంగా అవుతుంది. శిశువులకు క్షణికంగా ఉన్నా ఫరవాలేదుగాని ఈ గుణాలు లోతులోతుకు పోక పైపైనే వస్తూ పోతూ ఉంటే అదే నిజమైన జ్ఞానం.

మోక్షమనేది చచ్చిపోయిన తరువాత ఏదో లోకానికిపోయి అనుభవించడంకాదు. అది ఈ లోకంలోనే చేతికందిన పండల్లే కరతలామలకం కావాలి. ఇప్పుడు మోక్ష మబ్బితేనే చచ్చిం తర్వాత మోక్షమబ్బడం. ప్రస్తుతం దుఃఖంతో, కష్టంతో జీవితం గడిపి చచ్చింతరువాత మోక్షం వస్తుందని ఎదురుచూస్తే ప్రయోజనం లేదు.

బాల్యం మొదలుకొని కామక్రోధాలను నియమించినవాడు చిరంజీవి అవుతాడు. ఎంత వాన వచ్చినా తడియని గొడుగును 'వాటర్ ప్రూఫ్' గొడుగు అని అంటాము. మనంకూడా ఆ గొడుగువలె కామ–ప్రూఫ్, క్రోధ–ప్రూఫ్. శోక–ప్రూఫ్ కావాలి. అయితే అదేముక్తి. అదే మోక్షం. అది చనిపోయిన తరువాత దొరికే వస్తువు కాదు. ఈ లోకంలోనే మనకు అట్టిస్థితి కలిగిందా లేదా అని పరిశోధన చేసికొంటూ ఉండాలి. ఈ లోకమే ఆ పరీక్షకు ఒరిపిరాయి. మనకు శిశుస్వభావము ఏర్పడిపోవాలి. భయముగాని, దుఃఖముగాని మనస్సులో అతుక్కుని పోకుండా చేసికోవాలి. ఈ పక్వస్థితి మరింత కమియ పండితే మనమున్నూ సాక్షాత్తు దక్షిణామూర్తి (జ్ఞాని) వలె వుండిపోతాం.

పురుషసూక్తం చెబుతుంది – 'అమృతుడుగా వుండిపోవటమే మోక్షం' అని. ఆ స్థితిని పొందే ఉపాయం ఏమంటే మనం శిశువుల సారళ్యం, ఋజుత్వం అలవాటు చేసుకోవడమే. శిశువే దైవం కావాలి. మనం దేనితో ఎక్కువ నేస్తం ఉంచుకుంటామో ఆ వస్తువుగా ఐపోతాం. అందుచేతనే మహర్షులు దేవిని – 'తల్లీ! నీవు నాకు కుమారివై పుట్టు!" అని కోరుకోవడం. శిశువులే సాధారణంగా దేవతాస్వరూపులు. భగవంతుడే శిశువుగా అవతరించినపుడు వారిని లాలించి పాలించిన మహానుభావులు శిశుస్వభావులే అవుతారు. వారి మనస్సులకు కామక్రోధాదుల మురికి అంటదు.

వయస్సువచ్చినా మనం బాలురులాగా ఉండాలి – 'నీవు శిశువువు అయితే భగవంతుడవుతావు' అని ఉపనిషత్తులు చెపుతై. బిడ్డకు కోపశోకాలెట్లా దీర్ఘకాలం వుండవో అలానే మనకున్నూ అట్టి స్థితి అభ్యాసంమీద కావాలి. ఎట్టి కష్టాలు వచ్చినా ఓరిమితో ఆనందంగా ఉండడమే అమృతత్వమనిన్నీ, మోక్షమనిన్నీ చెప్పడం!

---

# సాయిబాబా

ఆధ్యాత్మిక వైజ్ఞానిక మాసపత్రిక

OFFICIAL ORGAN OF SRI MANGA BHARADWAJA TRUST

SRI MANGA BHARDWAJA TRUST

చీఫ్ ఎడిటర్: **శ్రీ పోలూరి శ్రీనివాసరావు** బి.ఎ.ఎల్.ఎల్.బి

ఎగ్జిక్యూటివ్ ఎడిటర్: **డా॥ ఆర్.ఎస్. శశిధర్,** పిహెచ్. డి

**సంపుటి: 28** **ఆగస్ట్ 2010** **సంచిక: 5**


శ్రీ సాయికున్న పూర్ణత్వమే కలిగితే తానుకానిదేదీ యీ సృష్టిలో లేదని తెలుస్తుంది. అప్పుడు అధికుడైన తాను, న్యూనులైన యితరులు, వారిని తామాశీర్వదించడము ఎలా సాధ్యం? అట్టి సమభావంతోనే సాయి భక్తులనాశీర్వదించేటప్పుడు 'అల్లామాలిక్', 'అల్లా అచ్ఛాకరేగా' అనేవారు. సృష్టి యావత్తునూ సాయి రూపంగా చూడలేని మన అజ్ఞాన దృష్టికి సాయి అన్న పరిమిత దేహంగల మహనీయుడు శిరిడీ అనే గ్రామంలో వుండి జీవులనుద్ధరిస్తున్నట్లు కన్పిస్తున్నదేగాని వారి అనుభవంలో కుక్క, మహనీయుడు, చీమ, దోమ తామే!

**- ఆచార్య ఎక్కిరాల భరద్వాజ**

సాయిబాబా పత్రికలో వెలువడే వ్యాసాలకు, అభిప్రాయాలకు ఆయా రచయితలే బాధ్యులు. శ్రీ మంగభరద్వాజ ట్రస్టుకు ఎటువంటి బాధ్యతా లేదు.

## విషయసూచిక


1. లాలీస్తే బిడ్డలు – పూజిస్తే దేవుళ్ళు 01
2. ఆధ్యాత్మిక సాధనను మెరుగుపరచే ఆంతరంగిక సాధనం 03
3. గురుమహరాజ్ తాజుద్దీన్ 05
4. అవధూత దర్శనము 09
5. శ్రీ సాయి సచ్చరిత్ర 16
6. శ్రీ దత్తలీలామృతం –సీరియల్ 19
7. వార్తాలాపము – సీరియల్ 22
8. అదృష్టం 26
9. శ్రీ భరద్వాజ లేఖామృతము 27
10. మహోన్నతమైన సమన్వయం 29



**చందా వివరములు**

| | |
|---|---|
| విడిప్రతి | : రూ. 10-00 |
| సంవత్సర చందా | : రూ. 100-00 |
| జీవిత చందా | : రూ. 1,116-00 |
| (సం॥లోపల 5 తేలిక వాయిదాలలో చెల్లించవచ్చును) | |
| (20 సం॥లపాటు మీకు పత్రిక పంపబడుతుంది) | |
| రాజపోషకులు | : రూ. 3,000-00 |
| మహారాజపోషకులు | : రూ. 5,000-00 |



**చిరునామా**

Sri Manga Bharadwaja Trust,
Bhakta Nivas, 12-1-170/46P,Hanuman Nagar,
Jaipuri Colony, Nagole, Hyderabad - 500 068
website: www.saibharadwaja.org

# ఆధ్యాత్మిక సాధనను మెరుగుపరచే అంతరంగిక సాధనం

- ఆచార్య శ్రీ ఎక్కిరాల భరద్వాజ

ఏ లక్ష్యాన్నైనా సాధించే పద్ధతిని సాధన అంటారు. అంటే, 'సాధ్యము' లేక మనమెన్నుకున్న లక్ష్యాన్ని బట్టి, మనమవలంభించవలసిన సాధనా పద్ధతి ఆధారపడుతుంది. లౌకికంగా వేరు వేరు లక్ష్యాలను సాధించుకుంటున్నవారు ఇలా చేయడం మనం చూస్తూనేవున్నాం. కనుక 'సాధన ఎలా చేయాలి?' అని అడిగే ముందు మనం సాధించదలచుకున్న లక్ష్యమేమో నిర్ణయించుకోవాలి.

ఎవరే లక్ష్యాన్ని నిర్ణయించుకున్నా అప్పటి పరిస్థితులలో అతడికది ఒక ప్రాకృతికమైన అవసరాన్ని తీర్చడమో లేక, తృప్తినీ, శాంతినీ ప్రసాదిస్తుందనో తలచి అలా నిర్ణయిస్తాడు. వాస్తవానికి ఈ లక్ష్యాలు ఒకదానిలో ఒకటి అంతర్భాగాలు. ప్రతివ్యక్తీ తను, తన కుటుంబమూ ఆరోగ్యము, పుష్టి, సంతోషము, తెలివి కలిగి జీవించగలగాలని ఆశిస్తాడు. ఇందుకు ఆరోగ్యాన్ని, బలాన్నీ యిచ్చే ఆహారము, ఆచ్ఛాదన, భద్రతలనిచ్చే యిల్లూ, గుడ్డా, తెలివినిచ్చే విద్య, అప్యాయతనిచ్చే తోడు సంపాదించాలని కోరుతాడు. అయినప్పటికీ ఇవన్నీ సమకూరినప్పుడు తనకు శాంతీ, తృప్తీ వాటంతట అవే లభిస్తాయని తలచబట్టే వాటినాశిస్తాడు.

పై చెప్పిన ప్రాకృతికమైన అవసరాలను ఎందరో సాధిస్తున్నారన్నా కూడా వారిలో ఎక్కువ మందికి వారాశించిన తృప్తీ, శాంతి కలగక పోవడం గమనార్హం. అవి లభించినట్లనిపించిన కొద్ది మందిలో కూడ అనుకోని విధంగా పరిస్థితులు కలసివచ్చి వారి హృదయంలో ఉత్పన్నమయ్యే కోరికలు నెరవేరుతూండడమే కారణమని సూక్ష్మంగా పరిశీలిస్తే తెలుస్తుంది. అంటే వారికి కలిగిన తృప్తీ, శాంతి బాహ్యపరిస్థితుల సానుకూలంమీద ఆధారపడినవే. అది గుర్తించి ప్రతిమనిషీ బాహ్య పరిస్థితుల సానుకూల్యం తన కెప్పుడూ వుండేలాగ చూచుకోవాలని యత్నిస్తాడు. అధికంగా ధనము, అధికారము, హోదా మొదలైనవాటిని సమకూర్చుకోజూస్తాడు. కాని అట్టి ఆశలే కల్గిన సాటివారి యత్నాలు అతడి కడ్డువచ్చినప్పుడు లేక బాహ్యపరిస్థితులనుకూలించక అవి సమకూడనప్పుడు అతడి కసంతృప్తీ, అశాంతి మిగులుతాయి.

పై చర్చకు పర్యవసానం తృప్తీ, శాంతి అనేవి మానవులందరికీ మౌలికమైన కోరికలనే. అందుకే ఆ రెండూ తనకిక ఏవిధంగానూ సమకూరవని నిర్ధారణ అయినవాడు ఆత్మహత్య, మద్యాదుల సేవనంలో బాహ్యవిస్మృతి చెందాలని చూస్తాడు. తృప్తీ, శాంతి జీవితాన్నే సార్ధకం చేస్తాయన్నమాట. తృప్తీ, శాంతులనే ఆనందమని చెబుతూ ఆధ్యాత్మికత అంతా అదే జీవిత పరమార్ధమని చెబుతుంది, ఆ లక్ష్యాన్ని సాధిస్తే మనిషికి కోరదగినదంటూ ఏమీ మిగలదని చెబుతుంది. దానిని సాధించడానికే సాధనను చెబుతుంది. ఇది వాస్తవమేనని ఎందరి అనుభవాలో నిరూపిస్తాయి. బుద్ధుడూ, యోగివేమన, భగవాన్ రమణమహర్షి వంటి విశిష్టవ్యక్తులు మన ప్రాచీన ఆచారాలనూ సాంప్రదాయాలనూ తెలుసుకొని, విశ్వసించి ఆచరించాకనే స్వతంత్రమైన అన్వేషణతో అట్టిలక్ష్యాన్ని పొంది, అటు తర్వాత ఉపనిషత్తులూ, భగవద్గీత మొదలైన ఋషి ప్రోక్తమైన సత్యాలనే, సాధనామార్గాలనే తిరిగి తమ శిష్యులకు బోధించడం గమనార్హం.

వీరు బోధించిన, అనుసరించిన సాధనలో ధ్యానం కీలక స్థానాన్నాక్రమిస్తుంది. అలానే ప్రపంచంలోని మత ధర్మాలన్నీ అర్థంచేసుకొని ఆచరించగలవారిని ధ్యానానికి యోగ్యులుగా చేయజూస్తాయి. అందుకే మనదేశంలో ప్రతి ఆస్తికుడూ ధ్యానమెలా చేయాలో నేర్చుకోవాలని ఉబలాట పడతాడు. "నే నెంత ప్రయత్నించినా మనస్సు ధ్యానంలో నిలవడంలేదు! నాకు ధ్యానమెలా చేయాలో తెలియడంలేదు. దానినెలా సాధించాలో చెప్పండి." అంటూ పెద్దలనడుగుతూవుంటారు. కాని చిత్రమేమంటే ఎందరినడిగినా, ఎంతయత్నించినా ఎక్కువమంది సఫలతనందక నిస్పృహచెందడం చూస్తాము. "అదెంతో కష్టం. మేము చెప్పిన మంత్రాన్నో, నామాన్నో జపిస్తూ పట్టువిడవకుండా యత్నిస్తూండు" అన్న సమాధానమే ఎక్కువ మంది 'పెద్దల' నుండి వింటాము.

కాని ఈ 'పెద్దలూ', వారి భక్తులూ కూడ ఒక సత్యాన్ని గమనించరు: ఇటు వంటి సాధనలు ఫలించాలంటే సాధకుని హృదయం మొదట తగురీతిన సంస్కరింపబడాలి. పైరువేయాలంటే అందుకవ రోధాలయిన అంశాలను ఆ భూమి నుండి తొలగించాలి; నేలలోని ఎత్తు పల్లాలను సమంచేయాలి; రాళ్ళను ఏరిపారేయాలి. కలుపు మొక్కలను తొలగించాలి. అంతే కాదు. గట్టిబారిన నేల మెత్తబారాలి అడుగుననున్న ఎక్కువ సారవంతమైన మట్టిని పైకి తిరుగవేయాలి; నీటితో తడపాలి; ఎరువు వేయాలి ఇంత చేస్తే గాని పైరు సరిగారాదు. ఆ తరువాత కూడ కలుపు మొక్కలను పెరికివేస్తూ, తెగుళ్ళు పట్టకుండా, పశుపక్ష్యాదులు పైరును పాడు చేయకుండా చూసుకుంటుండాలి. అంతవరకూ మంచి పంటనాశించలేము. ఈ వివరం చెప్పకుండా "విత్తనాలు నాటుతూవుండు, ఒకనాటికి ఫలిస్తుంది లే!" అన్నట్లుంటుంది ఈ పెద్దల సలహా!

నిత్యజీవితంలో మనలో పనిచేసే నిరుపయోగమైన రాగద్వేషాదులు, అంతస్థు హోదాల వంటి వ్యర్థమైన భావాలు మన హృదయం నుండి తొలగనిదే ఏ సాధన ఉపకరించదని తెలియాలి. మనలో రజస్తమ గుణాల వలన కలిగే ఆసురీసంపదను తొలగించుకొని సత్త్వగుణ ప్రధానమైన దైవీసంపదను ఆశ్రయించమని భగవద్గీత అందుకే చెపుతుంది, రజస్తమో గుణాలు ప్రకోపించిన వ్యక్తి బాహ్యంగా ఎంత సాధన చేస్తున్నట్లు కనిపించినా అతడికది సరియైన అవగాహనా, లక్ష్యశుద్ధీ (శ్రద్ధ) లోపిస్తాయని కనుక వారికెన్నటికీ సాధన సఫలంకాజాలదనీ కృష్ణుడు స్పష్టంగా చెబుతాడు. ఈ సూక్ష్మాన్నే అటుభాగవతమూ, ఇటు ఏసు క్రీస్తు గూడ "నీకితరులేమి చేయాలనుకుంటావో అది నీవితరులకు చేయి; ఇతరులు నీకేమి చేయకూడదనుకుంటావో అది నీవితరులకు చేయకు." అని చెప్పారు. దీనిని బుద్ధుడు సమ్యక్‌దృష్టి, సమ్యక్‌వాక్కు మొదలైన ఎనిమిది అంశాలుగా తమ అష్టాంగమార్గంలో చెప్పి అలా సౌశీల్యాన్ని సాధించుకున్నాకే సరియైన ధ్యానానికి మనిషి అర్హుడు కాగలడని చెప్పారు. రోజంతా అటువంటి అవరోధాలతో మనస్సునూ, హృదయాన్ని నింపుకుంటూ రోజుకు కొద్దినిముషాలు మాత్రమే వాటిని శుద్ధిచేసుకోజూస్తే అది సాధ్యపడేదేనా? ఇటువంటి వ్యర్థభావాలు ఒక్కసారిగా నశించవు. పొలంలో కలుపు మొక్కలు, తెగుళ్ళు ప్రబలకుండా నిరంతరం జాగరూకతతో వ్యవహరిస్తూ వుండవలసిందే గదా! దీనినే సాయి "దక్ష! (జాగ్రత్త)" అని ఒక్కమాటలో ఒక భక్తునికి బోధించారు.

# గురుమహరాజ్ తాజుద్దీన్

శ్రీ హజరత్ తాజుద్దీన బాబా ఆరాధన ప్రత్యేక వ్యాసం

- ఆచార్య ఎక్కిరాల భరద్వాజ

దైవత్వ ప్రతిభకంతతటికీ ప్రత్యక్షులు పూర్ణజ్ఞానాన్ని పొందిన మహాత్ములే! వారి జీవితాలు పవిత్ర మత గ్రంథాలలో చెప్పబడిన ధార్మిక జీవనాన్ని ప్రతిబింబించేటట్లు వుంటాయి. మానవ స్వభావాలో గల సహజమైన వక్రతవలన మనుషులంతా అతి తేలికగా అర్థమయ్యే ఆధ్యాత్మిక బోధనలను కూడా అపార్థం చేసుకుని, మొండి వైఖరితో వాటి పైననే ఆధారపడి ఆచరణలో కూడా చెడ్డమార్గం పడుతున్నారు. సత్యస్వరూపమైన దైవత్వం పొందడానికి దేవుని పట్ల సంపూర్ణ శరణాగతి మరియు ఆయన స్వరూపమే అయిన సమస్త జీవరాశిపట్ల నిర్మలమైన ప్రేమ, స్వచ్ఛమైన ధార్మిక జీవనాన్ని గడపటమూ ఆచరించక తప్పదని అన్నిమతాలూ బోధించి వున్నాయి. అయితే దైవం యందు కపటమైన ప్రేమను కనపర్చటము, తోటి జీవులపైన కక్షలు పూనడము, పతితమైన జీవితాన్ని గడపడమూ వంటి హీనస్థితికి దిగజారకుండా వున్న మతాలు చాలా అరుదు. మతాలు అలా కలుషితమైనపుడు ప్రజల అభిప్రాయాలను సవరించి వీలైనంత ఎక్కువ మంది ప్రజలను మళ్ళీ సన్మార్గానికి మళ్ళించడానికి మహాత్ములు మన మధ్య వుండటం ఎంతయినా అవసరం. మతం అటువంటి మహాత్ములయందే నివసిస్తుంది. వారి భుజస్కందాలమీదే నిలబడుతుంది.

తాజుద్దీన్ సర్కార్ ఇస్లాం మతంలోని ప్రథమశ్రేణిలోని మహాత్ములలో ఒకరు. ఆయన లక్షా ఇరవై అయిదు వేల (1,25,000) మందిని తనంతటి మహాత్ములుగా చేశాకనే జగత్తుతో తనకు గల సంబంధాన్ని తెంచుకుంటామని ప్రకటించి, తాము దయాగుణానికే మూల స్తంభమువంటివారు అని నిరూపించుకున్నారు. మహాత్ములకు మృత్యువు లేనేలేదని, వారు చిరంజీవులని మనకందరకూ తెలుసు. వారి సమాధులలోని మట్టి సహితమూ సత్యాన్వేషకులకు ఉపదేశాలను, ప్రోత్సాహాన్ని ఇవ్వగల్గినంతటి ఆధ్యాత్మిక శక్తి కల్గి ఉంటుంది. దీని వలన 1,25,000 మంది మహాత్ములు తయారయ్యే వరకు తాజుద్దీన్ బాబా సమాధి అటువంటి ఆధ్యాత్మిక శక్తి కలిగి వుంటుందని మనం గుర్తించాలి.

ఒక మనిషిని మహాత్మునిగా తీర్చిదిద్దడం అంటే మాటలు కాదు. సామాన్యమైన ఆధ్యాత్మిక ప్రబోధనం ద్వారా వారిలో దైవం పట్ల విశ్వాసాన్ని కలుగజేయవచ్చు. అయితే లౌకిక కట్టుబాట్లను అధిగమించి జీవితాలను సత్యాన్వేషణకు అంకితం చేయడానికి సద్గురువు యొక్క పూర్తి రక్షణ అవసరం! అటువంటి సద్గురువే తాజుద్దీన్ బాబా కూడా.

మానవజాతిని పాపం నుంచి, దాని ఫలితమైన మృత్యువు నుంచి రక్షించడానికే తానవతరించానన్న జీసస్ క్రీస్తు, మృత్యువు, వృద్ధాప్యము, రోగముల బారిన పడకుండా బైటపడే మార్గాన్ని అన్వేషిస్తానని ప్రతిజ్ఞ చేసిన బుద్ధుడు కూడ అందరి మానవులలాగే మృత్యువాతబడ్డారు కదా! మరి వారు చేసిన ప్రతిజ్ఞలను ఎలా నెరవేర్చుతున్నట్లు? అనే అనుమానం సామాన్య మానవులకు కలుగవచ్చు. ప్రవక్తలయొక్క మహాత్ముల యొక్క జీవితాలు సామాన్య జనుల జీవితాలవలె గాక అందుకు భిన్నంగా వుంటాయని, వారికసలు మృత్యువనేదే లేదని, వారు శాశ్వతమైన ఆధ్యాత్మిక స్థితిలో యెప్పుడూ జీవించే వుంటారనీ సమాధానం చెప్పినప్పుడు సామాన్య జనులకు నమ్మడం కష్టంగానే వుంటుంది. ఇటువంటి మన నమ్మకాన్ని చూచి నాగరికులు తరచుగా "నవ్వుతూ" వుంటారు.

ఏమైనప్పటికీ యీ ప్రవక్తలు, దైవాంశ సంభూతులూ తమ శిష్యులను దైవ న్యాయాన్ననుసరించి నడువవలసిన

ఆధ్యాత్మిక క్రమశిక్షణా రీతులను యేర్పరచారు. ఆ పద్ధతులను అనుసరించినట్లయితే ప్రతి వ్యక్తి తామందుకున్న ఉన్నత శిఖరాలను చేరుకుంటాడని, పూర్ణ జ్ఞానాన్ని పొందుతాడనీ ప్రవచించారు. పవిత్ర హిందూ మత గ్రంథాలలో హిందూ ఋషులు క్షుణ్ణంగా వివరించిన వివిధ రకాలైన యోగమార్గాలు, బుద్ధుడు ప్రవచించిన అష్టాంగ మార్గము(eight fold path), జీసస్ క్రీస్తు చెప్పిన (Sermon on the amount) ధర్మోపదేశాలు, ఇస్లాం మతంలోని అద్భుతమైన సిద్ధాంతరీతులు ఇవన్నీ మానవులను శాశ్వత ఆనంద పదివికి తీసుకుపోయే జీవన విధానాలే.

ఈ ప్రవక్తలు, మహా పురుషులు సామాన్య మానవుల మధ్య జీవించినప్పటికీ ఆ భగవంతుని కృప వలన, వారికి వారు విధించుకున్న అత్యుత్తమ క్రమశిక్షణ వలన, జాతి యందు తమకు గల అవధులు లేని కరుణ వలనా తమను తాము మహాత్ములుగా మలచుకున్నారు. వారు చెప్పినదంతా సత్యమేననడానికి, మానవుడిలో మహాత్ముడు కాగల శక్తి సామర్థ్యాలు పూర్ణంగా వున్నాయనడానికి వారి జీవితాలే మనకు సాక్ష్యాధారాలు. జీసస్ క్రీస్తు, "స్వర్గ సామ్రాజ్యము నీలోనే ఉన్నది". "స్వర్గ సామ్రాజ్యాన్ని అన్వేషించు" "స్వర్గంలోని నీ తండ్రివలె నిర్మలుడవై యుండు" అని మనకు చెప్పినపుడు పామరులమైన మనము దృఢమైన నమ్మకముతో పట్టుబట్టి కృషి చేస్తే ఆయన స్థితినే మనమూ పొందగలమనీ, ఆయన వాక్యాలనే మనమూ బోధిస్తామనీ ఆయన ఎరిగే వున్నారు. కాని జనబహుళ్యం తాము ఆచరించవలసిన ధర్మాలను ఉల్లంఘించడానికి బుద్ధుడు, క్రీస్తు మొదలైన వారు అవతారపురుషులని, కనుకనే వారు ఆ స్థితిని పొందారని' అజ్ఞులమైన మనము అటువంటి స్థితిని పొందడం అసాధ్యమనీ సాకు చెప్పుకుంటున్నారు. ఆ విధంగా జనబాహుళ్యం పెడమార్గాన పడి అంధత్వం చేత, నిర్లక్ష్య వైఖరి చేత దైవం మనకిచ్చిన వెలలేని కానుకలను పోగొట్టుకుంటామనే వుద్దేశ్యంతోనే మళ్ళీ మళ్ళీ మహాత్ములు మన మధ్య అవతరించి మన కళ్ళు తెరిపిస్తూ వుంటారు. వారు సక్రమంగా క్రమశిక్షణను పాటించి తమ నడవడికలో అన్ని విధాలుగా ప్రవక్తలను పోలి వుంటూ ప్రజలను తమ వలె ఆచరించడానికి ప్రోత్సహిస్తారు.

హజరత్ బాబా తాజుద్దీన్ ఔలియా అటువంటి గొప్ప మహాత్ములలో ఒకరు. వారు జీవించివున్నప్పుడు ఆధ్యాత్మిక ఔన్నత్యాన్ని ఋజువు చేయడమే గాక సమాధి చెందిన తరువాత కూడ జిజ్ఞాస గల భక్తులకు పిలిచిందే తడవుగా పలుకుతూ ఒక్కొక్కసారి భౌతిక రూపంతోనే దర్శనమిస్తూ ప్రవక్తలు, మహాత్ములు మరణించినప్పటికీ వారి మరణం సామాన్య జనుల మరణం వంటిది కాదని ఋజువు పరచారు.

అందుచేతనే బాబా తాజుద్దీన్ ఔలియా సత్యాన్వేషకులకు సరియైన బాట చూపడానికి తాము భౌతిక కాయంతో వున్నప్పటిలాగానే ఎప్పుడూ సిద్ధంగానే వున్నారు. ఒక్కొక్కసారి ఆయన లీలల ద్వారా, మరొకసారి భౌతిక రూపంలోనూ దర్శనమిచ్చి భక్తులకు తగిన సందేశాలను యిస్తూ ఉంటారు. ఆధునిక ప్రపంచం యిదంతా నమ్మినా నమ్మకపోయినా ఆయనను నమ్ముకున్న భక్తులు మాత్రం అందరికీ ప్రభువైన దేవుణ్ణి వేడుకొని ఆయన అందించే సందేశాలను, ఆశీర్వచనాలనూ నమ్మకంతో స్వీకరిస్తారు.

దైవం ప్రేమ స్వరూపం. నిరంతరభ్యాసం వల్ల మహాత్ములు తమ అహంకారాన్ని ఆ దైవమందు లయింపజేసి దైవ స్వరూపమైన ప్రేమతత్త్వమే వారుగా మూర్తీభవించి వుంటారు. అహంకారం సంపూర్ణంగా ఆయనయందే ఐక్యమైనప్పుడు అటువంటి మహాత్ముల కరుణ కూడా దైవం వలెనే నిత్యమై ఉంటుంది. "స్వర్గ రాజ్యమందలి నీ తండ్రి వలె నీవు కూడా నిర్మలుడవైయుండు" అని జీసస్ తన భక్తులకు చెప్పినందుకే, భగవంతుడు మానవుల పాప పుణ్యాలను పట్టించుకోకుండా ఎండను, వాననూ ప్రసాదిస్తాడు. ప్రవక్తలైన గౌతమబుద్ధుడు, క్రీస్తు, మహమ్మద్ మొదలయిన వారి కరుణ కూడా అలాంటిదే. వివిధ మతాలలో అత్యుత్తమ స్థితులను పొందిన మహాత్ములందరూ

సత్యంలోను, ప్రేమలోను ప్రవక్తలకు అతి సన్నిహితంగా పోలి వుంటారు. తాజుద్దీన్ బాబా అటువంటి స్థితినొందిన మహాత్ములలో ఒకరవడానికి సందేహమేమాత్రమూ లేదు. అందుకు నిరూపణలు చూద్దాం.

ఒక రోజున ఒక వేశ్య హుజూర్ తాజుద్దీన్ బాబాను ఆరాధించడానికి వచ్చి యీ విధంగా పాడింది:

"పుణ్య జీవులే వున్నారిక్కడ – పాపులు చేరే తీరమెక్కడ?"

ఇది విని తాజుద్దీన్ బాబా వెంటనే యిలా సమాధానమిచ్చారు. "మంచి వాళ్ళంతా అక్కడికే పొండి, పాపాత్ములంతా నా చెంతకు రండి" అన్నారు. ఎంతటి కరుణ!

మరొక సందర్భంలో తాజుద్దీన్ బాబా సకర్దరాలో ఒక దేవాలయాన్ని ఆనుకొని కూర్చున్నారు. వేలకొలది భక్తులు ఆయన చుట్టూ మూగారు. బాబా వారిని చూచి తన దృష్టిని ఆకాశం వైపు నిగిడ్చి ఇలా పలికారు : "ఓ దేవా! వీరు చేసిన పాపాలన్నింటికీ సమాధానం వారి నడుగకుండా నన్నే అడుగు, ఎందుకంటే వారందరూ నాకు చెందినవారే!" తన భక్తుల పాపాలకు తానే బాధ్యత వహించడమంటే మన పట్ల వారికి ఎంతటి దయ వుండి వుండాలో గదా!

తాజుద్దీన్ బాబా గురువుగా తన శిష్యులను ఎంతటి సమర్థవంతంగా తీర్చిదిద్దేవారో అంతగానూ తమ భక్తులను కన్న తల్లికంటే ఎక్కువగా ప్రేమించేవారు. వారిని దేనికొరకూ ఎన్నడూ ఆయన దిగులు పడనివ్వలేదు. ఆయనకు సేవ చేసుకోవడము, రోగ నివారణ మొదలైన న్యాయమైన వారి కోర్కెలను ఆయన నెరవేరుస్తూ ఆధ్యాత్మికంగా వారిని ఉన్నతులను చేసారు. సమర్థులైన మహాత్ములు వారి బోధనల యందే జీవిస్తారు, శ్రద్ధాళువులైన శిష్యులను ఆయన ఏమి బోధించారో ఈ ఆధ్యాయంలో మనం తెలుసుకుందాం.

1908 సంవత్సరంలో రాజా రఘోజీ మహరాజ్ హజరత్ తాజుద్దీన్ బాబాను సకర్దరా తెచ్చిన కొద్దికాలానికి ఒక సాధువు ఆయనను చూడడానికి వచ్చాడు. ఆ సాధువు మెడకు ఒక సంచి వ్రేలాడుతూంది. దాని నిండా చిన్న చిన్న మందుసీసాలు వున్నాయి. ఆ రోజుల్లో బాబా ఎక్కువగా సమాధిస్థితిలో పారవశ్యంలో వుంటూ, బాహ్యప్రజ్ఞను కలిగినప్పుడు తన చుట్టూ మూగిన వేలాది భక్తుల ప్రశ్నలకు, ప్రార్థనలకు సమాధానాలిస్తుండేవారు. ఎంతో కష్టం మీద ఆయన కొద్ది నిమిషాలు మాత్రం బాహ్యప్రజ్ఞలో వుండి మళ్ళీమళ్ళీ సమాధిలో మునిగిపోయేవారు. ఒక్కొక్కప్పుడు ఆయన తానున్న ప్రదేశాన్ని వదిలి దగ్గరలో వున్న పొలాల్లోను, అడవులలోను తిరుగుతూ ఉండేవారు. ఆ రోజుల్లో ఆ సాధువు తాజుద్దీన్ బాబాను దర్శించినప్పుడు బాబా అతనిని ఒక చిన్న గ్రామంలో నివసిస్తూ, ఇరవై నాలుగు గంటలూ (రోజంతా) దైవప్రార్థన చేసుకుంటూ, దైవం యొక్క సర్వ వ్యాపకత్వాన్ని ఒకక్షణం కూడా మరచిపోకుండా వుండమని సలహా యిచ్చారు. తాజుద్దీన్ బాబా యింకా యిలా చెప్పారు: "దైవాన్ని తెలుసుకోవడానికి నిజమైన మార్గం మానవసేవయే. ఆ సేవా మార్గాన్నే నేను నీకు ప్రసాదించాను. సాధువులాగా దుస్తులు వేసుకొని పూజలు, నమాజులూ నోటితో ఉచ్చరించిన మాత్రాన్నే దైవాన్ని పొందలేము. ఒక్క వ్యక్తి దుఃఖాన్ని తొలగించగల్గితే, నీవు చేసే ప్రతి యాత్రలోనూ వెయ్యి సార్లు హజ్, నమాజ్‌లు చేసినంత ఫలితం వస్తుంది." ఎందుకని? తన సేవతో ఎదుటి వ్యక్తి హృదయాన్ని జయించగల్గితే అంతకంటే పవిత్రమైన ప్రార్థనగాని, తీర్థయాత్రగాని నిజమైన భక్తునికి మరింకేమీ లేదు. ఎందువల్లనంటే కాబా (మక్కాలోని పవిత్రమైన ప్రదేశం) కంటే కూడా మానవ హృదయం వెయ్యి రెట్లు విలువైనది. ఆయన ప్రవచనాలు భగవద్గీతలోని వాక్యాలకు, ఖురాన్ షరీఫ్‌లోని వాక్యాలకు సరిగ్గా సరిపోతాయి.

1920 సంవత్సరంలో అరబ్బీ ఫకీరు ఒకాయన సకర్దలా వచ్చి బాబా ఆశీస్సులు పొందారు. ఆయన

బాబా వద్దకు వచ్చిన సమయంలో రాజమందిర ప్రాంతంలో తాజుద్దీన్ బాబా అటూ, యిటూ వేగంగా తిరుగుతూ వున్నారు. బాబా అలా తిరుగుతూ వుంటే ఆ అరబ్బీ ఫకీరు ఆయనను సమీపించడానికి తగిన అవకాశం కోసం ఎదురుచూస్తూ బాబాకు కొంచెం వెనకాలే ప్రవక్త మహమ్మదుల వారి స్తుతియైన దారూష్ షరీఫ్ మెల్లగా చదువుతూ తిరుగుచున్నాడు. హఠాత్తుగా తాజుద్దీన్ బాబా వెనుకకు తిరిగి అతనికిలా చెప్పారు: "కోరికలను అదుపులో వుంచు, అప్పుడే దైవాన్ని చేరే బాటలో సాగిపోవడానికి వెలుగు కనిపిస్తుంది. వ్యామోహమువలన, అస్థిరమైన కోరికల వలన కష్టము, దుఃఖమూ సంభవిస్తుంటుంది. అటువంటి వ్యామోహము లేకపోతే ఆనందమే ఆనందం".

మరొకచోట బాబా అతనితో యిలా చెప్పారు: "మానవుడొక్కడే నిజానికి కోరికని, కోపాన్ని జయించగల సమర్థుడు, ఈ రెండూ బలమైన శత్రువులు. కోపము, స్త్రీ వ్యామోహము మనిషిని అంధుడిని చేస్తాయి. ఆధ్యాత్మిక మార్గంలో దైవాన్ని చేరడానికి ఈ రెండు శత్రువులను జయించడం తప్ప సాధకునిగా మరో మార్గం లేదు."

## హజరత్ తాజుద్దీన బాబా సూక్తులు

"నీకు దేవుణ్ణి చూడాలనివుంటే నిన్ను నీవు తెలుసుకోవడం ఒకటే మార్గం." తాజుద్దీన్ బాబా తన భక్తులకు శిష్యులకు ఎల్లప్పుడూ ప్రాణాయామం చేయమని చెప్పేవారు. ఇంకా ఆయన భక్తిలోను, యోగం లోనూ తేలికైన పద్ధతులను నేర్పేవారు, "మనోనేత్రం ముందు గురువు యొక్క రూపాన్ని నిలుపుకొని, ఉచ్ఛ్వాస నిశ్వాసాలతో భగవంతుని నామాన్ని జపించండి".

'మీ కోరికలన్నింటినీ గురువు పాదాల చెంత సమర్పణ చేసి నిజమైన విశ్వాసంతో మీ గురువును ఆశ్రయిస్తే తప్పక భగవంతుని మహమ్మద్ ప్రవక్తల వారిని నిస్సందేహంగా పొందుతారని తెలుసుకోండి. కారణం, ఈ దృశ్యాదృశ్య ప్రపంచంలో రెప్పపాటులో సద్గురువు ప్రసాదించలేనిది ఏమీ లేదు' అనేవారు. దీనికాధారంగా యీ తత్వాన్ని చదివే వారు :

"ఎప్పుడూ భగవంతుని ఎడబాటుకు పరితాపం చెందుతూ యీ ప్రపంచంలో జీవించి, భగవంతుని యందలి భక్తి చెంత యీ ప్రపంచాన్ని విడవడమే నిజమైన ప్రాణత్యాగం".

"నిన్నే చూస్తూ, నిన్నే తలుస్తూ, నీ యందలి ప్రేమతో తన వునికిని మరచిపోవడమే నిజమైన షరీయత్, మారిఫత్ మరియు 'ఆహ్లేతరీకత్".

"మీ రూపాన్ని మనోనేత్రం ముందు నిలిపి ప్రతిశ్వాసతో మిమ్ములను గుర్తుంచుకోవడమే నిజమైన భక్తి."

"పక్షి గుడ్ల మీద కూర్చున్నట్లు నీ హృదయం మీద అధిష్టించు, ఈ అభ్యాసం నిన్ను పూర్తిగా మార్చి వేసి అద్భుతమైన అనుభూతులను ప్రసాదించగలదు".

"సుఖదుఃఖాలలో స్థైర్యాన్ని నిలుపుకొనేవారిని కూర్చిన ప్రశంస ఖురాన్, షరీఫ్‌లో వున్నది".

"నేను సుఖానికి పొంగను, దుఃఖానికి కృంగను, సుఖదుఃఖ సమయాలు అతిథులవలె వచ్చి కొద్ది సేపువుండి వెళ్లిపోయేవనే మనస్థైర్యం నాకు కలదు".

"సుఖాపేక్షను పూర్తిగా విసర్జించడమే ఫకీరుకు నిజమైన మార్గం. ఈ విధంగా భగవంతుని పాదాలయందు ఆత్మార్పణ చేసుకొని ఆయన యిచ్ఛపై ఆధారపడితే ఆయన సర్వవిధములా నిన్ను కాపాడి యిహపరాలలోని సర్వాన్నీ నీవు కోరినా, కోరకున్నా నీకు ప్రసాదిస్తారు."

– ఆచార్యులు రచించిన శ్రీ "హజరత్ తాజుద్దీన్ బాబా చరిత్ర" సౌజన్యంతో

---

# అవధూత దర్శనము

అవధూత శ్రీ వెంకయ్య స్వామి ఆరాధన ప్రత్యేక వ్యాసం **- ఆచార్య ఎక్కిరాల భరద్వాజ**

అదొక మారుమూల పల్లెటూరు. ఊరు చివరలో పాతకాలంనాటి ఆంజనేయస్వామి ఆలయం ప్రక్కనే నేలపై వెలుగుతున్న అగ్ని హోత్ర మున్నది. దాని ప్రక్కనే చిన్న ఈతాకు చాపమీద స్వామి కూర్చుని వున్నారు. చూడటానికి 70 లేక 80 సం॥ల వయస్సుగల వృద్ధులుగా వున్నారు. ఎంతో కష్టంమీద గాని లేవలేనివారివలె కన్పించారు. గుండు తల ఎక్కడో లోతుగా చూస్తూ చిత్రంగా వెలిగే కళ్ళు, కదలాడే బోసి నోరు, వుండివుండి మూలుగుతున్నట్లు అస్పష్టంగా ఆ నోటినుండి వెలువడే మాటలు - అప్పుడప్పుడు ఆయన తన గుండునూ, మూతినీ చేత్తో వ్రాసుకుంటున్నారు. ఎండనక, వాననక వెలిగే ధుని సెగకు కాబోలు కాగి కాగి, రాగి కాగులా తయారయింది- ఆయన శరీరచ్ఛాయ. వారి మొలకొక గోచీ మాత్రమున్నది. కొంచెం దూరాన ఒక కుటీరంలో ఒకరిద్దరు సేవకులు పనిచేసుకుంటున్నారు- ఆయన ప్రక్కనే నేల బారుగా చిన్న చక్రాలు గల చెక్కతో చేసిన తోపుడు బండి వున్నది. వారు నీరు త్రాగడానికి కాబోలు, ప్రక్కనే తాటాయాకుతో చేసిన దొన్నె లాంటిది ఒకటి వున్నది. ఆయనతోపాటు ఎప్పుడూ నలుగురు వ్యక్తులు తోడుగా వుంటారని, వారు రాత్రంతా ఆయనతోపాటే మేల్కొనవలసిందేననీ, ఆయన తనను ఎప్పుడు ఎక్కడికి తీసుకు వెళ్ళమంటే అక్కడకు వాళ్ళాయనను తీసుకువెళ్తారనీ చి.రామకృష్ణారెడ్డి చెప్పాడు. అపుడు ఆయనను ఒక వెదురుకర్రకు ఊయలతో కట్టిన గోనెపట్టాలో పడుకోబెట్టి ఆయన ఆగమన్నదాకా ఆగకుండా ఆయన చెప్పిన దిక్కుకు వారు మోసుకు వెళుతుంటారనిగూడా చెప్పాడు. వారెక్కడున్నా, ప్రక్కనే అతి దగ్గరలో అగ్ని అలానే వెలుగుతూండటు. ఒక పాత చాప, ఒకపాత గుడ్డలమూట, రెండు పాత దిండ్లు, ఒకటి రెండు అల్యూమినియం పాత్రలు తప్పవారి వద్ద యింకేమీ లేవు. స్వామి అమిత నిరాడంబరులు. నేను మొదటిసారి స్వామిని దర్శించినపుడు చూచిన దృశ్యమిది.

ఆ రోజులలో స్వామి దర్శనానికి ఎక్కువమంది వచ్చేవారు గాదు. చదువుకున్న వారసలే లేరని చెప్పవచ్చు. పశువులు కనిపించలేదని, జబ్బుపడ్డాయని, వాటిని గురించి ప్రశ్న చెప్పించుకోడానికి కొందరు మాత్రం వచ్చి పోతూండేవారు. "శ్రీ సాయిబాబా జీవితచరిత్ర" (వ్రాతప్రతి)" 'శ్రీగురుగీత' పారాయణ చేయడం వలన మాత్రమే నాకు వారి దర్శనం లభించింది. వారి సాన్నిధ్యంలోని పవిత్రత, వారిలోని అవధూత లక్షణాలు చూచాక ఆ ప్రాంతంనుండి నా దగ్గరకొచ్చే వారందరికీ స్వామిని దర్శించమని చెబుతుండే వాణ్ణి. ప్రశ్నలు చెప్పుకొనే ఆ పిచ్చాయనను దర్శించమని నేను చెప్పడమేమిటా అని మా సత్సంగంలో మేధావులనుకొనేవారికి విడ్డూరంగా తోచేదిగూడ. కానీ శ్రీసాయి అనుగ్రహంతో లభించిన దర్శనం వ్యర్థమెన్నటికీ కాదని చరిత్ర నిరూపించింది.

అయితే యిక్కడొక సూక్ష్మమున్నది. ఎక్కువమంది ప్రత్యేకంగా మహాత్ముల దర్శనం లభించాలని మాత్రమే "సాయిబాబా జీవిత చరిత్ర" మొదలయిన గ్రంథాలు పారాయణం చేయకుండటం మంచిది. మనస్సు మొదట ఆ సద్గురుని మీద స్థిరంగా నిలిచి ఎప్పుడూ ఆయనే గుర్తొస్తుండేలా, 'సాయి బాబా జీవితచరిత్ర' చదువుతూండాలి. అపుడు సకాలంలో, అంటే ఆత్మ వికాసానికి నిజంగా అవసరమైనపుడు తగిన మహాత్ముల దర్శనం అదే కల్గుతుంది. అపుడే చక్కని ప్రయోజనం నెరవేరుతుంది. నిజంగా శరీరానికి అవసరమైనపుడు మాత్రమే నీరు, ఆహారము తీసుకొంటుంటే ఆకలి దప్పులు సవ్యంగా వుండి ఆరోగ్యాన్ని, పుష్టిని యిస్తాయి. కేవలం ప్రక్కవారు వాటిని సేవించడం చూచి జిహ్వా చాపల్యం వల్లనో లేక అదొక సభ్యత, గొప్ప అన్నభావనతోనో వాటిని సేవిస్తే జీర్ణకోశం చెడిపోతుంది. అలాగే యిదీను. "సాయిబాబా జీవితచరిత్ర" పారాయణ అట్టి నిజమైన ఆకలిని కల్గిస్తుంది. అంతేగాదు, సరియైన ఆధ్యాత్మ పోషణ గూడ అందిస్తుంది. ఆ పారాయణ చేయకుంటే, దానితోపాటు ఇట్టి జాగ్రత్తలు తీసుకోకుంటే అదొక బలహీనతగా మారి సాధువేషం ధరించిన ప్రతివారినీ పిచ్చిగా నమ్మి, ప్రక్కదారి

పడతాము - జిహ్వా చాపల్యము లోనైతే యుక్తాయుక్త విచక్షణ లేకుండా కన్పించినదల్లా తినాలనిపించినట్లు.

ఇక అలానాడు అలా అతి నిరాడంబరంగా దర్శనమిచ్చిన ఆస్వామి రూపం మాటున ఎంత ఆధ్యాత్మిక సంపద దాగియున్నదో కాలాంతరంలో స్పష్టమైంది.

నెల్లూరు జిల్లా ఆత్మకూరు తాలూకాలోని నాగులవెల్లటూరులో సోంపల్లి పెంచలయ్య - పిచ్చమ్మ అను దంపతులుండేవారు. వారి ప్రథమ సంతానమే శ్రీ వెంకయ్యస్వామి. ఆయన జనన తేదీ మాత్రం స్పష్టంగా తెలయడం లేదు. 'పెద్దగాలివాన' నాటికి వీరికి సుమారు 30 సంవత్సరాలుంటాయట. మరొక భక్తుడు చెప్పి దానినిబట్టి 'ధాతనామ సంవత్సరంలోని కరువు' నాటికి స్వామివారికి 13 ఏండ్లట. వెంకయ్య చిన్నప్పుడు కొద్దికాలం తక్కిన పిల్లలలాగే రాత్రిపూట ఒకరి వద్దకెళ్ళి చదువుకునేవాడు. అప్పుడప్పుడు అతడు చెప్పేమాటలు సాటివారికి అంతుపట్టేవిగావు. ఆడుకోడానికి పిలిచిన సాటి పిల్లలతో "నేను దొంగతనం చేసి వచ్చాను. పోలీసులొచ్చినన్ను పట్టుకుంటారు. నాతో వుంటే మిమ్మల్ని గూడ పట్టుకుంటారు పోండి" అనేవాడు. అలా అందరినీ తరిమివేసి ఒక్కరే తలుపుచాటున కూర్చునేవాడు. యుక్త వయస్సులో అందరిలాగే అన్ని పనులూ చేసుకునేవాడు. కట్టెలు కొట్టి బండిలో తీసుకెళ్ళి నెల్లూరులో అమ్ముకొచ్చేవాడు. ఆకులతో దొన్నెలు చేసి అమ్మేవాడు. పొలం పనులకు వెళ్ళినా, కూలీకి వెళ్ళినా ఎంతో కష్టపడి పనిచేసేవాడు. అలా సంపాదించిన గింజలు ఇంట్లో ఇచ్చేసేవాడు. అతడు దున్నినచోట నాగటిచాలులో ఒకవైపు కోడిగ్రుడ్డు పెట్టి, మరొక వైపు నుండి చూస్తే కనిపించేటంత చక్కగా వుండేదట. అతడొక్కడే ఇద్దరు మనుషుల పనిచేసేవాడు. ఎంత చిన్నపనైనా చాలా శ్రద్ధగా చేసేవాడు. సాయిబాబా గూడా తామొకప్పుడు గుడ్డలు నేశామనీ, వారి సాటి మరొకడు రోజుకు రూ.50/ ఇంకొకడు రూ.100/- మరొకడు రూ.150/-లు విలువచేసే గుడ్డలు నేస్తే, తామొక్కరే రూ.600/-లు విలువచేసే గుడ్డలు నేసి తమ యజమాని మన్ననలు పొందా మనీ చెప్పారు. దీనినే పెద్దలు ఇంట గెలిచి, రచ్చగెలవడమన్నారు. అవధూతలైన చివటం అమ్మ, మాల పిచ్చమ్మగార్లు కూడా యిలానే చేసేవారు.

వారందరిలాగే వెంకయ్యకు గూడా అబద్ధమాడటమంటే గిట్టేదికాదు. ప్రక్కవారి కష్టాన్ని చూస్తూ వూరుకోలేదు. ఒకరోజు బిచ్చగాడొస్తే స్వామి తల్లి పిచ్చమ్మయింట్లో గింజలు లేవు పొమ్మన్నది. కానీ వెంకయ్య, "అరగంట ఆగి వచ్చావంటే పాతరనుండి గింజలు తీసిస్తారు. అపుడు వచ్చి పెట్టించుకో" అని చెప్పి తర్వాత గింజలు పెట్టి మరీ అతనిని పంపించారు. గడ్డి కోసుకొచ్చి ఆకలిగొన్న పశువులకు పెట్టేవాడు. చిన్నప్పటి నుండీ వెంకయ్య ఉత్తమ సంస్కారవంతుడు. తన చెల్లెలిని "అమ్మాయి" అని పిలిచేవాడేగాని ఏకవచన ప్రయోగం ఎన్నడూ చేసేవాడుగాదు. సాటిపిల్లలతో పాటు చెల్లెలుగూడ తనను పేరు పెట్టి పిలిస్తే, 'అలాకాదు, అన్నా అని పిలవాలి' అని అనునయంగా చెప్పేవాడు. సాటి పిల్లలందరికీ తనే నాయకుడు. ఇలా వెంకయ్యకు 20వ సంవత్సరమొచ్చింది. ఒకసారి తీవ్రమయిన జ్వరంతో వారంరోజులు పైగా అన్నం తినకుండా మంచంలో వున్నాడు. ఒకరోజు తల్లిదండ్రులతో, "మన యిండ్లు వేలం వేయబోతున్నారు. మీరెక్కడుంటారు?" అన్నారు వెంకయ్య. నిజానికలాంటి పరిస్థితేమీలేదు. అతనికి కమ్మిందని తలచి చికిత్సలు చేసారు. ఏమడిగినా. "ఊ...ఆ..." అని తప్ప మరేమీ మాట్లాడేవాడు కాదు. చివరికతనికి దయ్య పట్టిందని తలచి ఎన్నో కొత్తవైద్యాలు చేయించారు. ఒక నెల తర్వాత "చాకలియోగం" - "జక్కలియోగం" "మంగలి యోగం" అని అరుస్తూ వురంతటా పరిగెత్తి రెండు మూడు రోజులు ఏకాంతంగా గడిపి ఎప్పుడో తనకు తోచినపుడు యింటికి వచ్చేవాడు. ఒకప్పుడు ఇంట్లో కట్టివేస్తే అన్నమూ, నీళ్ళూ అడగకుండా కూర్చోవడంతో అతనిని స్వేచ్ఛగా వదలివేసారు. ఇలా ఒక సంవత్సరము గడిచింది. గ్రామస్థులంతా అతనిని 'పిచ్చి వెంకయ్య' అని వ్యవహరించనారంభించారు. ఈ దశలో జరిగిన ఒక సన్నివేశం గురించి ఒకప్పుడు స్వామి

స్వయంగా నారాయణయ్య అనే సేవకునితో యిలాచెప్పారు: "నాకు 19,20 సంవత్సరముల వయస్సులో ఒకరోజు పాము నా కాలిపై కాటేసి పడగ విప్పి నా ఎదుట నిలిచింది. దానిని మళ్ళీ కఱ్ఱతో కొట్టబోయాను. కాని అది కరిచేసింది గదా అనీ కొట్టిమాత్రం లాభమేమిటి అని ఆలోచించి ఇంటికి వచ్చేశాను. కాని నాకు విషం ఎక్కలేదు, మామూలుగా భోజనంచేసి నిద్ర పోయాను." తర్వాత మూడు నెలల పాటు పెంచలకోనలో ఏకాంతంగా గడిపి తర్వాత నాగుల వెల్లటూరు వచ్చాడు వెంకయ్య. కానీ అప్పటినుండి ఇంటికి రాకుండా చేలల్లోను, దొడ్లల్లోనూ, తిరుగుతూ, ఎవరి దగ్గరంటే వారి దగ్గర అన్నం తినేవాడు. అతని వంటిమీద నున్న గుడ్డలు బాగా చినిగిపోయివుండేవి. అటు తర్వాత రాజపద్మాపురంలో తన చెల్లెలు మంగమ్మగారింట భోజనం చేస్తూ చాలాకాలం ఆ ప్రాంతంలో తిరిగాడు. అందరూ అతనిని పిచ్చి వెంకయ్య అంటారేగాని అతడెవరినీ తిట్టేవాడు గాదూ, కొట్టేవాడూ గాదు. ఆకలి వేసినపుడు పెట్టేవారిదగ్గర చేయి చాపి, మిగిలిన సమయమంతా ఒంటరిగా తిరుగుతూండేవాడు.

క్రమంగా సన్నిహితులు ఆయనలో పొడచూపుతున్న మహత్తులు చవిచూడసాగారు. మంగమ్మ ఒకరోజు తన బిడ్డకు జ్వరం తగ్గలేదని యేడుస్తూ వుంటే వెంకయ్య, "ఎందుకమ్మా యేడుస్తావు? బిడ్డకు జ్వరం తగ్గిపోయింది. భయంలేదు" అని చెప్పి బిడ్డను చేతితో తాకాడు. నాల్గవ రోజుకల్లా యెట్టి వైద్యమూ లేకనే ఆ బిడ్డకు స్వస్థత చేకూరించి. పిచ్చి వెంకయ్య క్రమంగా "వెంకయ్యస్వామి"గా రూపొందుతున్నారు. ఆయనలో యిట్టి మార్పు కలగడం గురించి భక్తులు రెండు విధాలుగా చెప్పుకుంటారు. ఒకసారి అతడు పొలం దున్నుతూ ఎద్దు మొండికేసి సరిగా నడవకపోయేసరికి దానినెంతో తీవ్రంగా కొట్టాడు. అది విల విల తన్నుకొని పడిపోయేసరికి తీవ్రమైన పరితాపం చెంది తీవ్రవైరాగ్యంతో పెంచలకోన వెళ్ళాడని, అక్కడొక గొప్ప మహాత్ముని దర్శనం వలన జ్ఞానోదయమైందనీ కొందరు చెబుతారు. కొందరు యింకొకలా చెబుతారు: ఒకసారి ఎవరో సాధుపుంగవుడొచ్చి పాలు అడిగినపుడు వెంకయ్య ఆయనకు పాలు సమర్పించాడట. అపుడా సాధువు కరుణించి అతని నాలుకపై యేదో మంత్రం వ్రాసి వెళ్ళిపోయాడట. ఆ సాధువు శిరిడీ సాయినాథుడే అయివుండాలని సోదరులు మాకాని వెంకట్రావుగారు వ్రాసారు. ఈ యిద్దరి మహాత్ముల జీవిత విధానాలకు, లీలలకు, బోధనలకూ గల సన్నిహితమైన పోలికనుబట్టి యిది నిజమే అయివుండవచ్చు. ఈ ప్రాంతంలో ఎరుగని యింకే మహాత్ముని గూర్చి ప్రస్తావించని వెంకయ్యస్వామి ముందు ముందు శిరిడీ సాయిబాబా గురించి మాత్రమే తమ అన్నగారని వ్యవహరించడాన్ని బట్టి ఈ వాదం బలీయమౌతుంది. చిత్రమేమిటంటే సాయిబాబా కూడా తమ శిష్యులను "తమ్ముడా" అని పిలిచేవారు.

వెంకయ్య హృదయంలో జ్ఞానజ్యోతి వెలిగిందని, అది గుర్తించక యింటిలోనివారు అతని పిచ్చి కుదరడానికి పెండ్లి ప్రయత్నం చేయబోతే యిల్లు విడిచి పెంచెలకోనకు వెళ్ళిపోయాడని కొందరంటారు. పెంచెల కోనకు వెళ్ళి అక్కడొక రాత్రి చీకట్లో దారి తెలియక వెంకయ్య అటు యిటూ తిరుగుతూంటే ఒక జంగం దేవర వచ్చి అతనిని క్షణకాలంలో మనోవేగంతో దేవస్థానం వద్దకు తీసుకువెళ్ళాడట. తర్వాత అక్కడ అతడొక బిలంలో ప్రవేశించి, అక్కడ తపస్సు చేసుకుంటున్న మహనీయులెందరినో దర్శించాడట. వారిలో కణ్వ మహర్షిగూడ వున్నారట. అక్కడ 101మంది సాధువులను దర్శించి మూడున్నర రోజులు సేవించాడట. నాల్గవరోజుకు వెంకయ్యస్వామికి స్పృహ వచ్చేసరికి ఆయన మద్రాసు హైకోర్టు మెట్లమీద వున్నాడట. ఈ వివరాలు స్వామిని కొంతకాలం సన్నిహితంగా సేవించిన సోదరులు మాకాని వెంకట్రావుగారు సేకరించి వ్రాసారు. సాధకుడు తానాశ్రయించిన సద్గురువు యొక్క ఆదేశాన్ననుసరించి అనేకమంది మహాత్ములను దర్శించడం సాయి సాంప్రదాయము, దత్తాత్రేయ సంప్రదాయము గూడానని ఉపోద్ఘాతంలో గమనించాము. అక్కడ వెంకయ్య స్వామి వేరుశెనగపప్పు మాత్రమే తింటూ కొంత కాలమునుండి ఊర్లు తిరుగుతూ దుత్తలూరు, నబ్బువాడ గ్రామాల మీదుగా కోటితీర్థం, పెన్నబద్వేలు ప్రాంతం

చేరారు.

పై రెండు కథలలో యేది నిజమైనా సన్నిహితులైన భక్తులు చెప్పే వివరాలను బట్టిచూస్తే ఆయనకొక సద్గురువు లభించి వుండాలని, వారి అనుగ్రహంతోనే పిచ్చి వెంకయ్య "వెంకయ్యస్వామి"గా రూపొందియుండాలనీ తెలుస్తుంది. ఆయన సమాధి పొందే ముందుటిరోజంతా "సంపన్నత్వం, సాధారణత్వం, సద్గురుసేవ!" అని కేకలేశారు. అంటే అది వారి సాంప్రదాయమన్నమాట. మానవాళికి ఆయనిచ్చిన చరమోపదేశమదే. ఈ ఉపదేశాన్ని రెండు విధాలుగా వివరించవచ్చు.

మానవుడు మొదట దైవీసంపదను సాధించాలి. అదే ఆయన చెప్పి "సంపన్నత్వం", దైవీసంపద అంటే భగవద్గీత ఇలా చెబుతుంది. నిర్భయము, సాత్వికమైన చిత్తశుద్ధి, జ్ఞానయోగంలో స్థిరత, దానము, ఇంద్రియ నిగ్రహము, నిష్కామమైన యజ్ఞము, ఆత్మ విచారము మరియు గురువువద్ద నేర్చిన ఆధ్యాత్మ సూత్రాలను మననం చేయడము, తపస్సు, ఋజుత్వము, అహింస, సత్యము, క్రోధం లేకుండుట, త్యాగము శాంతి, కొండెములు చెప్పకుండుట, సర్వ భూతములయెడ దయ, ఇంద్రియ విషయాలపై వ్యామోహము వుండకుండుట, ధర్మ విరుద్ధమైన కార్యాలపట్ల లజ్జ, చాంచల్యం లేకుండుట, బ్రహ్మతేజస్సు, ద్వంద్వాలపట్ల సహనము చెక్కు చెదరని ధైర్యము, శుచి, ద్రోహము, మరియు గర్వము లేకుండుట. అది సాధించకుంటే సాధకులు చేసే యజ్ఞము, దానము, తపస్సు, కర్మలనే సాధనలు వారిలోని రజోగుణ, తమోగుణాలకు లోబడి విఫలమవుతాయని భగవద్గీతకూడా హెచ్చరిస్తుంది. స్వామి చెప్పిన రెండవపదం 'సాధారణత్వం', అంటే దైవీసంపద సాధించాక సాధకుడందుకు గర్వించకూడదు. లోకం దృష్టిలో సంపన్నత్వం కావచ్చుగాని అతనికది సాధారణమవ్వాలి. అంటే అతడు లోకం దృష్టిలో అతి సాధారణంగా జీవించాలి. అయినప్పటికీ సద్గురువునుండి అతడు నేర్చిన దానిని హృదయంలో నిరంతరమూ 'ధారణ' చేస్తూనే వుండాలి. అదే సాధారణత్వం. ఈ రెండూ "సద్గురుసేవ" వలన మాత్రమే సాధ్యమౌతాయని స్వామి బోధించారు. అలాగాకుంటే పవిత్ర గ్రంథాలు చదివే వారందరూ ఆత్మజ్ఞానులయ్యేవారేగదా! వారికి సద్గురు సేవ లభించనందున, లభించినా సద్గురువు నెలా సేవించాలో తెలియనందువలన, సంపన్నత్వమూ, సాధారణత్వమూ సాధించలేకపోతున్నారు. ఎవరెంత వేదాంతం నేర్చినా చివరికి సాధించి తీరవలసినవి ఈ మూడేనని స్వామి మనకందిరికీ తెలిపారు. సద్గురువంటే యెలాంటివారో, ఆయనను ఎలా సేవించాలో, ఆయన కృపకు ఎలా పాత్రులు కావాలో తెలియకుంటే మనకు సద్గురువు లభించినా గుర్తించలేము. ఆయన బోధను మనస్సులో ధారణ చేయలేక మనలోని సంకుచితత్వాన్ని, మౌఢ్యాన్ని ధారణ చేస్తుంటాము. స్వామిగూడా, "పొయ్యేవాండ్లని పోనిచ్చేదే గదయ్యా" అని వూరువుంటారు. సద్గురువెలావుంటాడో, ఆయనను ఎలా సేవించాలో తెలియనిదే నిజమైన కృప వెంకయ్య స్వామి నుండి కూడా పొందలేమని వారి చివరి ఉపదేశం మనలను హెచ్చరిస్తోంది. ఈ భావాన్నే శ్రీ శిరిడీ సాయిబాబా గూడ, 'మహారాజై గూడా పేద వానిలా జీవించే వాడే గొప్పవాడు' అన్నారు.

ఈ మాటలే స్థూలంగా మరో విధంగా కూడా అర్థం చేసుకోవాలి. మానవుడు త్రికరణశుద్ధిగా ధర్మబద్ధంగా శ్రమించి సంపన్నుడవ్వాలి. తర్వాత దానిని దానధర్మాలకు వినియోగిస్తూ సామాన్యంగా జీవించాలి. అటువంటి వాడు ముముక్షువైతే సద్గురు సేవ సకాలంలో దానికై అదే లభిస్తుంది. పై జెప్పిన సాయిసూక్తిని గూడా స్థూలంగా యిలానే అర్థం చేసుకోవాలి.

స్వామికి నిశ్చయంగా ఒక గురువున్నారని తెల్పే మరొక సంఘటన వున్నది. ఒకప్పుడు దశయ్య అనే సేవకుడు, "స్వామి మీకు ఎవరో ఒక ఋషి కనబడి నాలకమీద బీజాక్షరం వ్రాసారని చెబుతున్నారు. నిజమేనా?" అన్నాడు. అపుడు స్వామి, "మైసూరు మహారాజు త్రోవన పోతుంటే చూచినంతమాత్రాన మనకేమి వస్తుంది?

మనం చేసుకున్నదే గదా మనకు!" అన్నారు. ధర్మాచరణతో, వినయ విధేయతలతో మహారాజును మెప్పించిన రాజ కుమారునికే పట్టాభిషేకమై రాజ్యపదవి లభిస్తుందిగాని, ఆ వేడుకంతా చూచి ఆనందించే వారికి ఏమీ దొరగదు. అయితే 'మం చేసుకున్నదేగదా మనకు!' అన్న మాటలు బాగా గమనించాలి. మనమేమిచేస్తే దైవనిర్ణయంగా మనకు సద్గురువు లభిస్తాడో అలా చేసి ఆయనను సేవించి ఆత్మజ్ఞానమనే సామ్రాజ్యాన్ని మానవుడు పొందాలి. అదెలాగో తెలిపేది "శ్రీగురుచరిత్ర", "శ్రీ సాయిబాబా జీవితచరిత్ర"ల పారాయణమే. అలాటిదేమీ చేసుకోకుండా స్వామివంటి మహాత్ములను చేరేవారందరూ కేవలం పూర్వజన్మ ఋణానుబంధం వలన, పుణ్యం వలన చేరేవారే. ఆ ఋణాను బంధము, పూర్వ పుణ్యము వున్నంతవరకే వారినుండి ఐహికమైన సుఖశాంతులు మాత్రమే పొందుతారు. అటుతర్వాత ఆ మహాత్ముడితో వారికిగల ఆధ్యాత్మికమైన సంబంధము ఏ కొద్దిమందికో గాని మిగలదు. ఈ జన్మలో ఆయనకు ఏదో ఒక విధమైన సేవ చేసుకున్నవారు, వారితోగల గత ఋణానుబంధాన్ని పూర్తిగా తీర్చుకోనివారూ మాత్రమే శ్రీస్వామి మళ్ళీ అవతరిస్తే కలుసుకుంటారు.

నిజానికి స్వామిని తగురీతిన ఆశ్రయించినవారే లేరని స్వామి చెప్పారు. "కొండలు కొండలుగా డబ్బులున్నా ఒక్కరు గూడా అడుగరేమయ్యా? కొండలు పొర్లి జారి వచ్చేస్తున్నాయయ్యా" "ఏడు కొండలు వేలాని కొచ్చాయి, పాట పాడుకునే వాళ్ళుంటే కొనవచ్చయ్యా!" "నల్లకొండలు వేలాని కొచ్చాయి, కొనేవాడేలేడే!" అని అనేక సందర్భాలలో స్వామి అన్నారు. ఇలా అయితే నిజానికి మనమెవ్వరమూ ఆయన నుండి ఉత్తమ ఫలితం పొందలేదన్నమాట. దాని గురించి ఒక భక్తుడు, "మాకేమైనా బోధించండి స్వామీ" అని అడిగితే ఆయన, "బోధించేందుకేముందయ్యా? (నన్ను) చూచి నేర్చుకునేదేగదయ్యా!" అన్నారు. ఆయనను చూచి వారు నేర్చుకోమన్నదేమిటి?

1. మొదటగా వారిలోని ఉత్తమ గుణాలను పనిలో త్రికరణ శుద్ధి, సాటి జీవులపై ఆదరణ.
2. పూర్ణుడైన సద్గురువును ఆశ్రయించి సేవంచడమెలాగో మహాత్ముల చరిత్రలనుండి తెలుసుకోవాలి.
3. దివ్యమైన రీతిన మనకు భగవంతుడు ఆదేశించిన సద్గురువును అంటిపెట్టుకోవాలి.
4. వారి అనుగ్రహంతో అనేకమంది పూర్ణ పురుషులను ఆహోబిలంలో స్వామి దర్శించినట్లే దర్శించాలి.
5. వారందరివద్దా సేకరించిన సత్యాలను మన సద్గురువు చెప్పినదాంతో సమన్వయ పరచుకొని, ఆయన ఆదేశించిన సాధన ఎక్కడ వుండైనా చేసుకొనవచ్చు. అందుకే ఒక భక్తుడు, "స్వామీ నన్ను సాధన చేసుకుంటూ ఎక్కడ వుండమంటారు?" అని అడిగినపుడు ఆయన, "ఒంటిదూలపు ఇల్లు వేసుకొని ఎక్కడైనా వుండవచ్చు" అని చెప్పారు. ఇవన్నీ మనకు స్వామిచేసి చూపినవే.

ఇలాగాక భగవదాదేశంగా వారిని గురువుగా పొంది, గురుసేవా విధానం తెలుసుకొని ఆ ప్రకారమాయనను యెట్టి లౌకికమైన కోరికలూ లేకనే కేవలం మోక్షేచ్ఛతో సేవించినవారు మాత్రమే ముక్తి పొందే వరకూ వారితో పాటు జన్మించి సేవిస్తూ వుంటారు. స్వామి ఒకప్పుడు, 'వెయ్యి గొఱ్ఱెలలో మన గొఱ్ఱె ఎక్కడున్నా నేరుగా కాలుపట్టి లాక్కురావచ్చు గదయ్యా!' అని చెప్పినది కేవలం లౌకికమైన కోరికలతో వారిని సేవిస్తూ వుండే వారితో వాటిని పోల్చారు. కారణం వారికి మోక్షము, గురుశుశ్రూష తెలియవు. శైవ సాంప్రదాయ గ్రంథాలలో గూడ ముముక్షువులుగాని పామర జనాన్ని "పశువులు" (అంటే ఆశ, రాగము, ద్వేషము మొదలైన పాశాల చేత బంధించబడి, ప్రేరేపించబడి మాత్రమే అన్ని పనులూ చేసేవారు) అని భగవంతుణ్ణి పశుపతియనీ అంటారు.

శ్రీ స్వామి పెంచలకోనలో తాము చేసిన తపస్సు గురించి నారాయణయ్య అనే సేవకునితో ఒకనాడిలా చెప్పారు: "ఒక్కొక్కప్పుడు పెంచలకోన అడవులలో మూడు రోజులు రాత్రింబవళ్ళు గడిపేవాడిని. ఒక్కొక్కప్పుడు

లోకమే తెలిసేది గాదు. అన్నము, నీళ్ళు సంగతిగూడా తెలిసేదిగాదు. లోకం తెలిసినపుడు మాత్రం గోనుపల్లెకు వచ్చి యెవరినైనా అడిగి అన్నం పెట్టించుకొని తినేవాడిని" ఇట్టి స్థితి పెంచెలకోనలో వారికి సద్గురువు దర్శనం, సేవల వలన కలిగిందని తలచవచ్చు. కారణం అట్టి అదృష్టవంతులకు మాత్రమే అలాంటి స్థితి కలుగుతుంది. శ్రీ సాయిబాబా ఒకప్పుడు తమ గురుసేవా వృత్తాంతం చెబుతూ ఇలా అన్నారు :

"ఇక్కడే చావడిలో నాగురువును చూచాను. ప్రశాంతము, గంభీరము అయిన ఆయన ముఖంలోని నిత్యసంతుష్టి నన్ను ముగ్ధుణ్ణి చేసింది. నా దృష్టి ఆయన ముఖంమీద నిలచిపోయేది. ఆయన సన్నిధిలో నాకు ఆకలిదప్పులు తెలిసేవిగావు".

వెంకయ్య స్వామికి వారి గురువు ఒక వింతైన సాధన విధించినట్లు, తరువాత ఆయన దానిని సాధ్యమయినంతవరకూ నలుగురి దృష్టిలో పడకుండా కొంతకాలం కొనసాగించినట్లు తోస్తుంది. స్వామి ఉన్మత్తావస్తలో వుండగా ఒక కపిలబావిలోకి వాలియున్న చెట్టుకొమ్మలకు తమ కాళ్ళుపెనవేసి తలక్రిందులుగా వ్రేలాడేవారు. కాళ్ళు పట్టుతప్పి బావిలో పడిపోతే ఆయన మరల బావినీటి నుండి యెక్కి వచ్చి మరలా అలానే వ్రేలాడేవారట. ఒక్కొక్కప్పుడు రెండెడ్ల బండిపోతూ వుంటే స్వామి ఆ బండి వెనుకగా వచ్చి యెక్కి కూర్చునేవారు. తర్వాత కాళ్ళు బండిపైన తల మరియు శరీరము క్రిందకు వ్రేలాడుతుండేవి. యెవరైనా చూస్తే ఆయన వెంటనే లేచి మామూలుగా కూర్చునేవారు. శ్రీసాయిబాబా కూడా తమ గురుసేవ గురించి యిలా చెప్పారు: "నా గురువు నన్ను ఒక చెట్టుకొమ్మ నుండి బావిలోకి తలక్రిందులుగా వ్రేలాడదీశారు. నా తల నీటికి మూడడుగుల యెత్తునున్నది.... నన్ను అలా వదిలేసి ఆయన ఎటో వెళ్ళిపోయారు. ఆయన 5 గంటల తర్వాత తిరిగి వచ్చి, 'ఎలావున్నావు?' అన్నారు. నేను 'పరమానందంలో తేలి పోతున్నాను' అన్నాను. ఆయనెంతో సంతోషంతో నన్ను కౌగలించుకొని, నా దేహాన్ని నిమిరారు. శిష్యుడుగా నన్ను అంగీకరించారు. నా దృష్టిని ఆయన మీద లగ్నం చేశాను. నా ధ్యానమూర్తి ఆయనే నిజానికి యిట్టి వింతైన యోగసాధన ఒకటున్నది. గణేశపురి వాస్తవ్యులైన శ్రీ నిత్యానంద పరమహంస యిలాటి సాధన చేశారు. ముస్లిం మహాత్ములతో గూడ బాబా ఫరీద్‌గంజ్ షక్కర్ అను మహాత్మడు 40 రోజులు యిలాటి తపస్సు చేశారు.

ఒకరోజు చలమానాయుడు స్వామితో, "స్వామీ, రాముడు, కృష్ణుడు మొదలగువారికి కూడా గురువున్నారు. మరి మీకు గురువు లేడేంటి?" అన్నాడు. స్వామి, "చలమానాయుడా, నీకు పిచ్చా యేమి? ఇది పదోచూపు, నీవెరుగవులే!" నీవు యేమన్నా కోరుకో. వాటంతటవే వస్తాయి. నాకు గురువెందుకయ్యా, నా నెత్తిన మరలా?' అన్నారు. ఈ మాటలు సరిగా అర్థం చేసుకోకుంటే స్వామి తమకు గురువేలేదని చెప్పినట్లు తోస్తుంది. తెలియనివారికి అదెంతో గొప్పదనిపించవచ్చు గాని, తెలిసినవారికి అదెంతో హీనమనిపిస్తుంది. రాముడు, కృష్ణుడు సాక్షాత్తు భగవదవతారాలైనా తమకెట్టి గురువూ అవసరం లేదని విఱ్ఱ వీగలేదు. నిజానికి పసితనంలోనే తల్లికి తననోట పదునాలుగు భువనాలు దర్శనమిచ్చిన కృష్ణునికి గురువెందుకు? భగవద్గీతలో ఆయన తనకు ముల్లోకాలలోనూ ప్రయత్నించి సాధించుకోవలసిందేదీ లదని స్పష్టంగా చెప్పారు. అయినప్పటికీ శ్రేష్ఠులైనవారు యెలా నడుచుకుంటారో దానినే లోకులందరూ అనుసరిస్తారు. గనుక వారికి కర్తవ్యంబోధించడానికి రాముడు, కృష్ణుడుగూడా గురువుల నాశ్రయించి, యెంతో కాలం సేవించారు. విశ్వగురుడైన దత్తాత్రేయుడు బ్రహ్మ, విష్ణు శివాత్మకుడు, సాక్షాత్తు పరబ్రహ్మమే అయివుండి గూడా అవధూతగా భూమిపై అవతరించినపుడు తాను 24 మంది గురువులను సేవించి, ధ్యానించి జ్ఞానం పొందినట్లు చెప్పాడు. శిరిడీలో సాయిబాబా అవతరించినపుడు గూడా ఆ దత్తాత్రేయస్వామి తనొక గురువును సేవించినట్లే చెప్పాడు. శిరిడీలో జరిగిన చరిత్రను బట్టి చూస్తే అట్టి గురుసేవా వృత్తాంతం

నిజంగా జరిగి వుండడానికి అవకాశమే లేదు. 16 సంవత్సరాల యువకుడుగా ఆయన మొదట ప్రకటమయ్యేసరికి ఆయన పరిపూర్ణుడుగా వున్నాడు. అంతకు ముందు 12 సంవత్సరాలు ఆ వేపచెట్టు క్రింద భూగృహంలో వున్నారు. అంటే వారికి 4వ యేటనే సద్గురువు లభించారన్నమాట. అదెలా సంభవం? దీనినిబట్టి ఆయన శిరిడీ గ్రామానికి చెందిన పిల్లవాడె యుండాలి. కానీ ఆ గ్రామంలో ఆనాడు అలాంటి పిల్లవాడై లేడు. ఆయన 16వ శతాబ్దానికి చెందిన హుమాయూన్ చక్రవర్తికి అక్బరును కొడుకుగా ప్రసాదించామని చెప్పారు. తామే కబీరునని గూడ చెప్పారు. తామే అక్కల్కోట స్వామినన్నారు. 20వ శతాబ్దానికి చెందిన అక్కల్కోట స్వామియే 13వ శతాబ్దానికి చెందిన రెండవ దత్తావతారమైన శ్రీ నృసింహసరస్వతీస్వామి. ఈ స్వామియే 1340వ సంవత్సరములో పిఠాపురం (తూర్పుగోదావరిజిల్లా)లో అవతరించిన శ్రీ పాదవల్లభుడు. అందుకే సాయిబాబా తమ వయస్సు లక్షల సంవత్సరాలు అని చెప్పారు. ఈ చర్చ యొక్క పర్యవసానమేమిటి? ఉత్తములైన సద్గురువెన్నడూ తనకు గురువేలేడని చెప్పరు. అలా చెప్పినవాడు ఆశ్రయించదగని నిషిద్ధ గురువని ఆధ్యాత్మ సాంప్రదాయం. కనుక శ్రీ వెంకయ్యస్వామి చెప్పిన ఈ మాటలను ప్రత్యేకంగా అర్థం చేసుకోవాలి. "నా నుంచి నీకేమి కావాలో దానిని పొందు. అంతేగాని నాకు గురువున్నారో లేదో, వారెవరో, యివన్నీ నీకెందుకు?" అని వారిమాటలకర్థం. తామే యిప్పుడు గురువనబడు స్థితిలో వున్నారు గదా- దానిని వినియోగించుకుంటే చాలునని వారి భావం. ఆయన "మాది పదవచూపు" అన్నారు. ఒక ఆధ్యాత్మ సంప్రదాయ ప్రకారం సాధకునిలో షట్చక్రాలనబడే ఆయా యోగశక్తి కేంద్రాలేగాక, భృకుటిలోని ఆజ్ఞాచక్రానికీ, తలపైనుండే సహస్రారానికీ మధ్య మరి మూడు యోగ కేంద్రాలున్నాయి. ఈ తొమ్మిదింటిపైనా "పదవచూపు" యైన సహస్రార చక్రం వుంటుంది. దారిమధ్యనే గురుపాదాలు. లేక "గురుపదము" లేక సద్గురువనబడే ఆధ్యాత్మస్థితి వుంటాయి. మరొక ఆధ్యాత్మిక సాంప్రదాయం ప్రకారం "మూలాధారం" నుండి సహస్రారం వరకు తొమ్మిది చక్రాలు. అటుతర్వాత సాధకుని కుడి రొమ్ములో అనుభవమయ్యే హృదయ స్థానమైనదే పదవ చూపు. కొందరు మహాత్ములవలె. స్వామి చెంతనగూడ నిరంతరము 'ధుని' లేక నిరతాగ్ని హోమంగూడ వారికొక గురువుండి తీరాలన్న దానికి మరొకగుర్తు. శిరిడీ సాయిబాబా, శ్రీ ధునివాలాదాదా (ఖాండ్వా)ల వలె స్వామి గూడ నిరంతరమూ అగ్నిహోత్రం చేసేవారు. ఆ మహాత్ములవలెనే స్వామిగూడ నైష్టిక బ్రహ్మచారి, అంటే ఆజన్మ బ్రహ్మచారి. నైష్టిక బ్రహ్మచారి తన జీవిత పర్యంతమూ తన గురువు చెంతనే వుండాలి. ఆ గురువు సమాధి చెందినా, లేక అదృశ్యము, దివ్యము అయిన సూక్ష్మరూపంలో వున్న వారికి ప్రతి రూపంగా అట్టి సచ్ఛిష్యుడు నిరంతరమూ అగ్నిని వ్రేల్చి దానినే సేవిస్తూ వుండాలని శాస్త్రం. ఈ మహనీయులందరూ ఈ సాంప్రదాయం పాటించిన వారే. అందుకే స్వామి అగ్నిని గురించి, "ఇక్కడ జరిగేది కోటిలింగాల పూజగదయ్యా" అన్నారు. తిరుపతిలో జరిగిన ఒక యజ్ఞం గురించి ఒక భక్తుడు ఆయనతో చెబితే, ఆయన "అయ్యా! అక్కడ నలభై రోజులు జరిగే ఫలితం యిక్కడ నాలుగు గంటల్లో వస్తుందా?" అన్నారు. అక్కడ తిరుపతిలో చేసే యజ్ఞంలో ఆరాధించబడే అగ్ని కేవలం ఒక దేవతయే. సాయిబాబా, వెంకయ్య స్వామి సేవించిన అగ్ని సకల దేవతా స్వరూపము, త్రిమూర్త్యాత్మకము, పరబ్రహ్మస్వరూపము అయిన సద్గురువే. అందుకే, "స్వామి గుండం వేసుకోడానికి 4 అంగుళాల దూరంలో తలవుంచి పడుకోవడం చూచాను. ఆ సెగకు మనమైతే ఓర్చుకోలేము" అని స్వామి సేవకులు చెప్పారు.

శ్రీ దత్తాయ గురవేనమః

(- ఆచార్యులు రచించిన అవధూత శ్రీ వెంకయ్య స్వామి చరిత్ర సౌజన్యంతో)



# శ్రీ సాయి సచ్చరిత్ర



మరాఠి మూలం: శ్రీ హేమాద్పంతు జూలై సంచిక తరువాయి

స్వేచ్ఛానువాదం: పరమపూజ్య ఆచార్య శ్రీ ఎక్కిరాల భరద్వాజ అధ్యాయం - 50

శ్రీ గణేశాయ నమః, శ్రీ సరస్వత్యై నమః, శ్రీ గురుభ్యోన్నమః,

శ్రీ కులదేవతాయై నమః శ్రీ సీతారామచంద్రాభ్యాం నమః శ్రీ సద్గురు సాయినాథాయ నమః



జ్ఞానయజ్ఞ స్వరూపమంటే ఏమిటో చెప్పుకుందాము. 'అహం బ్రహ్మోస్మి' అనేది యూపస్తంభం. పంచమహాభూతాలూ యజ్ఞ మండపం. జ్ఞానేశ్వర్ భేదమే యజ్ఞ పశువు(121). పంచేంద్రియాలు, పంచప్రాణాలు యజ్ఞోపచార వస్తువులు. మనోబుద్ధులనే యజ్ఞ కుండంలో జ్ఞానాగ్నిని ప్రజ్వలింపబడుతుంది(122). జీవుడు యజ్ఞకర్త అయిన యజమాని. అతడు అజ్ఞానమనే నేతిలో అగ్నిని ప్రజ్వలింపజేస్తాడు. యజ్ఞకర్తయైన యజమాని, అజ్ఞానమనే నేయి-ఇవి లేకుండా జ్ఞానం జ్వలిమచదు(123). ఆ జ్వాలలో జీవేశ్వరభేదం దహనమై అభేదజ్ఞానం ప్రకటమవుతుంది(124). స్వచ్ఛమైన అద్దం ఏవిధంగానైతే దుమ్ముతో కప్పబడివుంటుందో అదే విధంగా కామ క్రోధాల అధీనంలో వున్న అజ్ఞానంలో జ్ఞానం కప్పబడివుంటుంది(125).

చంద్రబింబాన్ని రాహువు కప్పివేసినట్లు, నాచు నీటిని కప్పివేసినట్లు, స్వయం ప్రకాశమైన జ్ఞానాన్ని మాయ కప్పివేస్తుంది(126). గొప్ప గొప్ప ఆధ్యాత్మిక వేత్తల మనస్సులు గూడ ఈ మాయ వలన భ్రష్టుపట్టి వారు అధోగతి పాలవుతారు. ఆ మాయనుండి బయటపడడానికి ఉపాయం తెలిసిగూడ బయటపడక యధేచ్ఛగా ప్రవర్తిస్తారు(127). వారు కళ్ళు వున్న గుడ్డివారివలె ప్రవర్తిస్తారు. ప్రజల సాంగత్యాన్ని వదలి నిస్సంగులవుతారు. కానీ దుస్సాంగత్యంలో పడి యధేచ్ఛగా ప్రవర్తిస్తారు(128). వానప్రస్థాశ్రమం స్వీకరించినవారు గూడ మరల గృహస్థాశ్రమం వైపు మళ్ళుతారు. విధి విహిత కర్మలను ఆచరింపక నిషిద్ధ కర్మలను ఆచరిస్తారు(129). పాపాలను నిరసించి ప్రయత్నంతో పాపాలను చేయనివారే తిరిగి ఆ పాపాలను చేయడానికి ఉద్యుక్తులవుతారు. ఇటువంటి వారి స్థితిని గూర్చి ఏమని చెప్పగలము? ఇటువంటి వారిది ఏ జాతి అని చెప్పాలి?(130). పాపపు నీడను కూడా ఇష్టపడని గొప్ప ఆధ్యాత్మిక స్థితి కలిగినవారు గూడ మాయా ప్రభావం వలన మంచి చెడుల విచక్షణా జ్ఞానం లేనివాడై దీపానికి ఎరయై పోయే పురుగువలె వ్యామోహంలో పడతాడు(131). పాపం చేయడం అజ్ఞానం అని అతనికి తెలిసినప్పటికీ వాసనల కారణంగా కోరికల ఒత్తిడివల్ల అతడు దానిని లక్ష్యపెట్టడు(132). కేవలం విషయవాసనల ప్రభావం వల్లనే ఇటువంటి కార్యాలు జరుగుతాయి. కామం అంటే కోరిక, సర్వ అనర్థాలకూ హేతువు. ఆ కోరికే క్రోధంగా మారుతుంది(133). కోరికకు ఆటంకం వస్తే అదే క్రోధంగా పరిణమిస్తుంది. అదే అడుగడుగునా మోక్షానికి

అడ్డు పడుతుంది. జ్ఞానానికి ప్రతిబంధకమైన ప్రవృత్తి యిదే(134). జీవులన్నింటినీ కామ క్రోధాదులే బాధపెడుతుంటాయి. ఇవి జ్ఞానాన్ని అంటిపెట్టుకునే వుంటాయి. ఇవి నీరు లేకుండానే ముంచేస్తాయి. అగ్ని లేకుండానే దహించివేస్తాయి. ఏ అస్త్రశస్త్రాలూ లేకుండానే సంహరిస్తాయి. తాడు లేకుండానే బంధిస్తాయి(135,136). వీటిముందు జ్ఞానులు గూడా నిలువలేరు. అవి జ్ఞానులను సహితం చిత్తుగా పరాజితులను చేస్తాయి. వీటికి మహా ప్రళయాన్ని సృష్టించే సామర్థ్యం వుంది. అవి తెలియకుండానే జీవులను వశపరచుకుంటాయి(137) చందన వృక్షం యొక్క మూలంలో ఏ విధంగానైతే కాల సర్పాలు చుట్టుకుని వుంటాయో, అదే విధంగా ఈ కామ క్రోధాదులు జ్ఞాన గర్భాన్ని చుట్టుకుని వుంటాయి(138). ఇంద్రియాలు మనస్సు, కోరికకు స్థానాలు. ఈ కోరికలు జీవుల జ్ఞానాన్ని మూసివేసి జీవులను మోహంలో పడవేస్తాయి(139). చందనం కావాలంటే ఆ సర్పాలను చంపేయాలి. అలానే జ్ఞాన విధిని సంపాదించాలంటే కామ క్రోధాదులను నశింపజేయాలి(140). సర్పాలను చంపకుండా చందనాన్ని పొందగలమా? భయంకరమైన కృష్ణ సర్పాన్ని సంహరించకుండా నేలలో పాతి పెట్టిన నిధి లభిస్తుందా?(141). అదే విధంగా ఆత్మజ్ఞానాన్ని పొందాలంటే మాయను తొలగింపజేయడం ఒక్కటే సాధనం(142).

కనుక ముందుగా ఇంద్రియాలను స్వాధీనం చేసుకోవాలి. అప్పుడు కామ క్రోధ, మోహాదులు నశిస్తాయి. జీవుడు కామ క్రోధాధుల వశుడై వుంటే అతని జ్ఞానాన్ని అజ్ఞానం ఆవరించివుంటుంది(143). దేహం కంటే ఇంద్రియాలు సూక్ష్మమైనవి. ఇంద్రియాల కన్నా మనసు సూక్ష్మతరమైనది. మనస్సు కన్నా బుద్ధి సూక్ష్మతరమైనది. అట్టి బుద్ధికంటే ఎక్కువ సూక్ష్మమైనది పరమాత్మ(144). సర్వ ధర్మాలకూ అతీతుడైన ఈ పరమాత్ముడే పరమసత్యం. అతనే పరమహితకరుడు. అతడే అమృతమయమైన సత్త్వస్వరూపము(145). అదే శుద్ధ బుద్ధ నిత్యముక్త అభేద స్థితి కలిగిన పరమానంద చైతన్య స్వరూపము(146). దేనినైతే పంచీకరణమని అంటారో అదే మాయారూప దర్శనం. దీనిని తెలుసుకోవాలి(147). అపంచీకృత పంచమహాభూతాలను పంచతన్మాత్రలు అంటారు. పంచ ప్రాణాలు, ఇంద్రియాలు, మనస్సు, బుద్ధులు ఆత్మయొక్క సూక్ష్మ శరీరం(148). పంచీకృత పంచభూతాలనుండి విరాట్ పురుషుడు ఉద్భవిస్తాడు. అది ఆత్మయొక్క స్థూలరూపం(149). స్థూల సూక్ష్మ శరీరాలకు కారణం కేవలం ఆత్మస్వరూప జ్ఞానం లేకపోవడమే(150). చైతన్య ప్రతిబింబితమైన, కేవలం అజ్ఞాన కారణభూతమైన ఆత్మయొక్క కారణ శరీరాన్ని అవ్యాకృతుడని, అవ్యక్తమనీ అంటారు(151). ఆత్మ గూర్చిన అజ్ఞానమే దీనికి కారణం. అది అవయవ రహితమూ కాదు, అవయవ సహితమూ కాదు. బ్రహ్మైకత్వ భావం వల్లనే ఈ శరీరం నశిస్తుంది(152). స్వస్వరూపంలో, ఆత్మ స్వరూపంలో ఐక్యమవడమే మోక్షం. బ్రహ్మాత్మైకత్వ జ్ఞాన ప్రాప్తి తోనే అజ్ఞానం నశిస్తుంది. అందువలన అజ్ఞానాన్ని తెలుసుకోవడానికి అజ్ఞాన నిరూపణం అవసరం(153,154). బ్రహ్మజ్ఞానం ఇంద్రియాలతో తెలుసుకోలేనిది. అయినప్పటికీ అది బుద్ధి గ్రాహ్యం. అంటే బుద్ధితో గ్రహించవచ్చు(155). ఆ పరబ్రహ్మం ఓంకారమనే శబ్దబ్రహ్మగా ఆవిర్భవించింది. ఆ శబ్ద బ్రహ్మం నుండి అవ్యక్తము, అవ్యక్తము నుండి మహత్తత్త్వము, మహత్తత్త్వము నుండి పంచ మహాభూతాలూ ఆవిర్భవించాయి. పంచమహాభూతాలనుండి జగత్తు ఆవిర్భవించింది. ఈ జగత్తే అవిద్యామాయరూపదర్శనం. ఈ అవిద్యకు అంటే అజ్ఞానాన్ని తొలగించుకొవడానికి అజ్ఞాన వివేచన అవసరం. అజ్ఞానమనే పొరను ఉపదేశబలంతో తొలగించాలి.

స్వప్నంలో మనోనేత్రం త్రిభువనాలనూ చూస్తుంది. త్రాడు పాములాగ, ముత్యపు చిప్ప వెండి లాగ, సూర్య కిరణాలు మృగతృష్ణలాగ కనిపిస్తాయి. అగ్ని గోళాన్ని గుండ్రంగా త్రిప్పితే అగ్నిమయం ఏర్పడుతుంది. అలాగే ఈ ప్రపంచం లేకున్నా వున్నట్లు కనిపిస్తుంది. ఇదంతా మాయ విలాసమే. అజ్ఞానమే, తేజోవంతమైన రత్నం మట్టిలో కూరుకుపోయివుంటే దాని మలినాన్ని తీసివేస్తే ఎప్పటిలాగే ప్రకాశిస్తుంది. ఈ జగత్తు అనే మాయబజారులో అసలు వస్తువుతోపాటు నకిలీ వస్తువులు గూడ ఎన్నో వుంటాయి. అందువలన తెలిసినవారిని వెంట తీసుకుని వెళ్తే వారు అసలు వస్తువును తెలియజేస్తారు. అలాగే సద్గురువు గూడ అజ్ఞానమేదో తెలియజేస్తాడు. శృతులు ఆత్మ గురించి వర్ణించాయి. కానీ ఆత్మ జ్ఞానాన్ని కలిగించలేవు. కారణం ఆత్మ మాటలకు అందనిది. అనుభవంతో గానీ సాధ్యం కానిది. కనుక ఉపదేశమూ అజ్ఞానమే. అందుకని సద్గురువు ఉపదేశము, అంటే బోధ అనే సాత్వికమైన అజ్ఞానంతో శిష్యుని అజ్ఞానాన్ని తొలగిస్తాడు. అప్పుడు అతనిలో దాగివున్న జ్ఞానం అనుభవమవుతుంది. గురుసేవ వలన, పరిప్రశ్న వలన గురువు ప్రసన్నుడై శిష్యునికి ఆత్మజ్ఞానాన్ని ప్రసాదిస్తాడు(156-205).

గ్రంథంలోని విషయం పూర్తయినప్పుడు వక్త శ్రోతలను క్షమాపణ వేడడం సంప్రదాయ పద్ధతి(206). కానీ ఈ సచ్చరిత్ర విషయంలో మాత్రం అది వర్తించదు. కారణం దీని రచనా కర్తను నేను కాను. శ్రీ సాయియే నా చేతికి కలం యిచ్చి స్వయంగా వ్రాయించు కుంటున్నారు(207). నాకు పొగడ్త అనే భూషణం అవసరం లేదు. దూషణ గూడా నాకు అంటదు. శ్రీ సాయియే స్వయం కర్త. ఆయన తమ మహిమను ప్రకటం చేసుకోవడానికి నా మనసులో ప్రవేశించి ఈ విషయం యొక్క అర్థాన్ని వ్రాయించారు. కనుక ఈ గ్రంథ రచనను దూషించినవారు, భూషణంగా భావించినవారు-ఇరువురూ నారాయణ స్వరూపులే. నాకు వందనీయులే కేవలం భక్తులను అనుగ్రహించడానికి, లోకాన్ని రక్షించడానికీ శ్రీ సాయిబాబా శరీరధారణ చేసారు(214).

ఈ హేమాద్పంతు అనన్యభక్తితో సాయి చరణాలకు సాష్టాంగ ప్రణామం చేస్తున్నాడు. రాబోయే అధ్యాయంలోని రసవత్తరమైన లీలలు వినడానికి ఏకాగ్ర చిత్తంతో సంసిద్ధులు కమ్మని శ్రోతలకు విన్నవించుకుంటున్నాడు(215).

స్వస్తిశ్రీ సంత సజ్జన ప్రేరితమైన, భక్త హేమాద్పంతు విరచితమైన 'శ్రీ సాయి సచ్చరితము' నందలి 'అజ్ఞాన నిరసనము' అను యాబదియవ అధ్యాయము సంపూర్ణము.

**- సశేషం**

చదవండి! **శ్రీ హజరత్ తాజుద్దీన్ బాబా చరిత్ర** చదివించండీ!!

తెలుగు : ఆచార్య శ్రీ ఎక్కిరాల భరద్వాజ

వెల : రూ॥ 40-00 లు

ప్రతులు:- **శ్రీ గురుపాదుకా పబ్లికేషన్స్,**
c/o, **Sri Manga Bharadwaja Trust,**
Bhakta Nivas, 12-1-170/46P, Hanuman Nagar,
Jaipuri Colony, Nagole, Hyderabad - 68
Phone : 040-20063300

**Send DD in favour of "Sri Manga Bharadwaja Trust (Publications)", payable at Hyderabad OR Ongole**



# శ్రీ దత్తలీలామృతము

## (శ్రీ దత్తాత్రేయస్వామి చరిత్ర)



జూలై సంచిక తరువాయి

- శ్రీమతి శ్రీదేవి



"అయ్యా! ఏది కోరినా ఆ కోర్కె నెరవేరుస్తానని అన్నారు. మాకు యిహలోకమునకు సంబంధించిన కోరిక లేమీ వద్దు. ఆ పరంధాముడు, లోకేశ్వరుడు శ్రీ దత్తాత్రేయ స్వామిగా భూమిపై వెలసి సహ్యాద్రిపై కొలువై వున్నారని అంటారు. ఆ స్వామి దర్శనం చేసుకోవాలని వున్నది. మీరు దయతో శ్రీ దత్తస్వామి దర్శనం చేయించండి. నాకదే చాలు. మీరు జ్ఞాన సంపన్నులు. మీకు అసాధ్యములేవీ వుండవు." విష్ణుదత్తుని కోర్కెవిని బ్రహ్మ రాక్షసుడు పెద్దగా నవ్వాడు.

"బ్రాహ్మణోత్తమా! మీ కోరిక చాలా గొప్పదే! మీరు కోరినట్లు నేను స్వామిని చూపిస్తాను. కానీ మీరు ఆయనను గుర్తించలేరే! ఆ స్వామి చిత్రవిచిత్ర రూపములతో తిరుగుతూ వుంటారు. నేను చూపించినా మీరు ఆయనను తెలిసికొని సేవించుకొనటం చాలా కష్టం. సరే, మీరు అడిగారు కనుక నేను మూడుసార్లు స్వామిని చూపిస్తాను. ఆపైన మీ ప్రాప్తము ఎట్లా వుంటే అట్లా జరుగుతుంది" అన్నాడు.

ఒకనాటి ఉదయం బ్రహ్మరాక్షసుడు ఊరిలో సంచరిస్తూ ఒకచోట స్వామిని చూచి వెంటనే విష్ణుదత్తుని వద్దకు వచ్చి "రండి రండి. స్వామిని చూపిస్తాను" అంటూ అతనిని స్వామి వున్న ప్రదేశానికి తీసుకొనివెళ్ళాడు. "అరుగో. ఆయనే స్వామి" అంటూ దూరము నుండి స్వామిని విష్ణుదత్తునికి చూపి బ్రహ్మరాక్షసుడు అదృశ్యుడైనాడు.

ఆ సమయంలో స్వామి పిచ్చివానివలె వున్నారు. మద్యము, మాంసము అమ్మే అంగడి వద్ద సంచరిస్తున్నారు. ఆయన ముఖం అతి భయంకరంగా వుంది. ముఖం పైనా ఒంటి నిండా కల్లు కారుతుండగా శరీరమంతటా ఈగలు ముసురుతూ వున్నాయి. ఎఱ్ఱబారిన కళ్లను గిరగిరా తిప్పుతూ కోపంగా చూస్తున్నారు స్వామి. తూలుతూ అటూ యిటూ ఒరిగిపోతూ నడుస్తున్నారు. ఒక్కొక్కసారి క్రింద పడిపోతున్నారు. మరలా లేచి మద్యం త్రాగుతున్నారు. సమీపించ లేనంతటి దుర్గంధభరితమైన శరీరంతో మాంసభక్షణ చేస్తూ ఆ అంగడి వద్దనే అటూ యిటూ తిరుగుతున్నారు స్వామి.

విష్ణుదత్తుడు స్వామిని చూచాడు. ఎంతో అసహ్యకరమైన ఆ రూపాన్ని చూచి సంశయించాడు. 'ఏమిటీ చిత్రం! బ్రహ్మరాక్షసుడేమో "యితడే స్వామి" అని చెప్పాడు. ఆ మాట నిజమేనా? దత్తస్వామి యీ విధంగా వుంటారా!

ఇంత అనాచారం ఎక్కడైనావుందా? బ్రహ్మరాక్షసుడు పొరపాటున చెప్పాడేమో! ఏమైనా శ్రోత్రియ బ్రాహ్మణుడనైన నేను యీ కల్లు అంగడిలోకి అడుగుపెట్టేదెలా? స్వామి ఆ అంగడి దాటి యివతలకు రానే రావటంలేదు. స్వామికి నమస్కారం చేసుకోవాలంటే ఆ మాంసపు అంగట్లోకి వెళ్లక తప్పదు. ఛీ! ఛీ! అక్కడికెలా వెళ్లగలను? ఎవరైనా చూశారంటే నన్ను ఎంత నీచంగా చూస్తారు? ఇప్పుడేమి చేయాలి? అసలు ఈయన నిజంగా స్వామియేనా? కాదా?' అని ఆ బ్రాహ్మణుడు తనలో తాను వితర్కించుకొంటుండగా స్వామి నెమ్మది నెమ్మదిగా అక్కడి నుంచి కదలి వెళ్లి అదృశ్యుడైనారు.

చేసేదేమీలేక విష్ణుదత్తుడు నిరుత్సాహంగా యింటిముఖం పట్టాడు. దారిలో బ్రహ్మరాక్షసుడు కన్పించి. "ఏమయ్యా బ్రాహ్మణుడా. బలే బ్రాహ్మణుడవే. మంచిపనిచేశావులే. చేతికి చిక్కిన రత్నాన్ని చేజార్చుకున్నావే! నేను ముందే చెప్పలేదా? స్వామి వికృతాకారముగా కూడా సంచరిస్తారు. మనలను పరీక్షిస్తారు. నీవు గుర్తించలేవు, నమ్మలేవు అని కూడా చెప్పాను కదా! అన్నంత పనీ చేశావు. సరే. ఇక ముందైనా జాగ్రత్తగా వుండు. స్వామిని యింకొకసారి చూపిస్తాను." అన్నాడు.

మళ్లీ యింకొక రోజు బ్రహ్మరాక్షసుడు వచ్చి, "రావయ్యా, రా, రా, తొందరగా రా. స్వామి యిక్కడే దగ్గరలోనే తిరుగుతున్నాడు." అంటూ విష్ణుదత్తుని తీసుకొవెళ్లాడు. "అడుగో, ఆయనే స్వామి" అంటూ విష్ణుదత్తునికి చూపి తాను అదృశ్యుడైనాడు. ఆ సమయంలో స్వామి స్మశానంలో వున్నారు. శరీరమంతా దుమ్ము కొట్టుకొనివుంది. చుట్టూ కుక్కలు వున్నాయి. కళ్లు ఎఱ్ఱగా వున్నాయి. ఒక చేతిలో కపాలము, మరొక చేతిలో పొడవైన ఎముక వున్నాయి. కొన్ని ఎముకలు మెడలో దండలుగా వ్రేలాడుతూ గలగలా శబ్దం చేస్తున్నాయి. కొన్ని ఎముకలు మోచేతులపైనా, కొన్ని ముంజేతులకూ కట్టి వున్నాయి. కొన్ని చెవులకు వ్రేలాడుతూన్నాయి. విష్ణుదత్తుడు స్వామి రూపాన్ని చూచి భయభ్రాంతుడైనాడు. వెంటనే రాక్షసుని హెచ్చరికలు గుర్తుకొచ్చి గుండెదిటవు చేసుకొని తడబడే అడుగులతో స్వామిని సమీపించి వణికేచేతులతో నమస్కరించాడు. స్వామి ఎఱ్ఱని కళ్లతో వురిమి చూశారు. చేతిలో వున్న ఎముకతో విష్ణుదత్తుని గట్టిగా బాదసాగారు. చుట్టూ వున్న కుక్కలన్నీ 'భౌ''భౌ' మంటూ మీదకొచ్చాయి. భయంతో బ్రాహ్మణుని పైప్రాణాలు పైనే పోయాయి. బ్రతికుంటే బలిసాకుతిని బ్రతకవచ్చునుకుంటూ విష్ణుదత్తుడు కాలికి బుద్ధి చెప్పాడు. పరుగెత్తిపారిపోయి యిల్లు చేరి ఊపిరి పీల్చుకున్నాడు. ఇంతలో రాక్షసుడు అక్కడికి వచ్చాడు. విష్ణుదత్తుని చూసి నవ్వసాగాడు. "ఏమి చేస్తాం? దైవలీలల ముందు మానవుని సామర్థ్యం నిలబడుతుందా? ఎన్ని విధాల ప్రయత్నించినా దైవబలం ముందు మనం ఓడి పోవలసిందే. స్వామి ఎంతగానో భయపెడ్తారు. మన చిత్తస్థైర్యాన్ని పరీక్షిస్తారు. నీవేమో ధైర్యంగా నిలువలేకపోయావు. నేను మాత్రం ఏమి చేయగలను? నీ ప్రాప్తం, నీ అదృష్టం అలా వుంది. నీకు మూడుసార్లు స్వామిని చూపిస్తానని మాట యిచ్చాను. ఆడిన మాట తప్పను. ఇంకొక్కసారి మాత్రమే స్వామిని చూపిస్తాను. ఇక నీ యిష్టం." అని చెప్పి మాయమైపోయాడు.

విష్ణుదత్తుడు ఖిన్నుడైనాడు. సిగ్గుతో తలదించుకున్నాడు. జరిగిన ఘటన తలచుకొంటుంటే అతనికి బాగా దు:ఖం వచ్చింది. అతని బాధ చూసిన అతని భార్య సుశీల "అయ్యో! ఎంతపని జరిగింది? రెండుసార్లు వచ్చిన

అవకాశము చేజారిపోయిందే! ఏమిచేస్తాము? మన ప్రాప్తము అలావుంది. జరిగినదేమో జరిగి పోయింది. దాని గురించి ఆలోచించ వద్దు. బాధ పడవద్దు. స్వామి మనపై మాయను కప్పి పరీక్షిస్తున్నారు. అమాయకులము అజ్ఞానులము అయిన మనము ఆ పరీక్షలకు తట్టుకొనాలంటే ఎంతటి నిబ్బరము ధైర్యము కలిగి వుండాలో కదా. ఈ సారి ధైర్యంగా స్వామిని శరణువేడండి. భక్తవత్సలుడు, దయామయుడు అయిన స్వామి యీసారైనా కరుణించి ఆదరించక పోతారా!" అంటూ భర్తను ఓదార్చి, ధైర్యం చెప్పింది.

మరొక రోజు బ్రహ్మరాక్షసుడు విష్ణుదత్తుని వద్దకు వచ్చి "విప్రోత్తమా! మాట ప్రకారం మూడవ సారి స్వామి దర్శనం చేయించవచ్చాను. ఇదే చివరిసారి కనుక యీసారి నీవు స్వామి కరుణకు పాత్రుడవు కావాలని కోరుకుంటున్నాను. మనం త్వరగా వెళ్తే స్వామి దర్శనమౌతుంది." అన్నాడు. సుశీల "ఈ సారి ధైర్యంగా వెళ్లి కార్యం సాధించుకొని రండి" అన్నది. బ్రాహ్మణుడు వెంటనే బ్రహ్మరాక్షసునితో బయలుదేరాడు. స్వామిని ఎప్పుడెప్పుడు చూస్తానా అనుకొంటూ గబగబా నడువసాగాడు. 'ఈ సారైనా స్వామిని సేవించుకొనగలనా? అనుకొంటూ బాధ పడసాగాడు. 'అయ్యో ఎంతటి నిర్భాగ్యుడను? స్వామిని దర్శించి, సమీపించి కూడా సేవించుకోలేకపోయానే! స్వామిని చూచి భయపడి పారిపోవటమా! స్వామి కొట్టితే ఏమి? కోస్తే ఏమి? స్వామి ఏమి చేసినా అది అనుగ్రహమే కదా! అభయప్రదాతనుచూచి భయపడే బుద్ధిహీనుడు యీలోకంలో నేను తప్ప వేరెవరు వుంటారు? ఆయన స్వామి అని తెలిసి కూడా ఆ రూపాన్ని చూచి జంకటమా! ఆయన ఎలావుంటేనేమి? ఏమిచేస్తుంటేనేమి? ఆయన ప్రవర్తనను, ఆయన రూపాన్ని, వేషాన్ని శంకించటానికి మనమెంత? మన తాహతెంత? భగవంతుని ఆక్షేపించేటంతటి వాడనా నేను? ఛీ!ఛీ! ఎంతటి మూర్ఖుడను! ఇక ఈ సారి ఏమైనా సరే–స్వామి ఎలా వున్నా, ఏమి చేసినా సరే. పోయి ఆయన రెండు పాదాలు గట్టిగా పట్టుకొంటాను. స్వామి తిట్టినా కొట్టినా ఆ పాదాలను విడువను గాక విడువను" అని నిశ్చయించుకొన్నాడు.

బ్రహ్మరాక్షసుడు విష్ణుదత్తుని ఊరి బయటకు తీసుకుని వెళ్లాడు. ఇద్దరూ మాలపల్లె చేరారు. అక్కడ వున్నారు స్వామి! చిత్రమైన వేషంతో చిత్రమైన చేష్టలతో మరింత భయంగొలుపుతున్నారు. అక్కడ ఒక చచ్చిన గాడిద పడివున్నది. స్వామి దానిని సమీపించి దాని మాంసాన్ని ముక్కలు ముక్కలుగా కోసి కాకులకు, కుక్కలకు, నక్కలకు విసిరి వేస్తున్నారు. రాక్షసుడు "ఓ విప్రుడా! అరుగో స్వామి! వెళ్లు, వెళ్లు, తొందరగా పోయి పాదాలమీద పడు. పో. "అంటూ తాను మాయమైపోయాడు. విష్ణుదత్తుడు స్వామిని చూశాడు. స్వామిని చూసి అసహ్యించుకోలేదు. భయపడలేదు. ఎంతో ధైర్యంతో పరుగెత్తి స్వామి పాదాలపై పడ్డాడు. రెండు పాదాలు గట్టిగా పట్టుకొని "శరణు శరణు దేవదేవా!" అంటూ శరణువేడాడు.

స్వామి బలంగా అతనిని విదిలించుకొని పలుసార్లు కాళ్లతో తన్న సాగారు. కఠినమైన పదాలతో ఆగ్రహంతో తీవ్రంగా తిడుతూ కొడుతూ విష్ణుదత్తుని తరిమి తరిమి కొట్టసాగారు. విష్ణుదత్తుడు స్వామి ఏమి చేసినా భయపడకుండా స్వామి పాదాలపై పడుతూ శరణు వేడుతూనేవున్నాడు.

- సశేషం

# వార్తాలాపము

**జూలై సంచిక తరువాయి** **(సీరియల్)**

ఆత్మ సాక్షి, ఆత్మ సత్, చిత్, ఆనందస్వరూపము. దృశ్యములు అనగా దేహేంద్రియాదులు, వానికి విపరీతములగు స్వభావము కలవి అసత్ పదార్థములు, జడములు, దుఃఖరూపములు. ఈవిధముగా సంశయములేని నిశ్చయము కలుగుటయే వివేకము.

బ్రహ్మాదిస్థావరాన్తేషు వైరాగ్యం విషయేష్వను।

యథైవ కాకవిష్ఠాయాం వైరాగ్యం తద్ధినిర్మలమ్ ॥

"బ్రహ్మమొదలు స్థావరపదార్థమువరకును కల విషయముల యందు రాగమును పొందకుండ వానిని కాకిరెట్టతో సమానముగా చూచుట శుద్ధవైరాగ్యము."

శాస్త్రకారులు విషయములను కాకి, కుక్క, పంది మొదలగువాని మలములతో పోల్చిరి. ఏలనన ఆయాజీవులు మలమును భక్షించును. కావున అవి మలముయొక్క మలము అగుటచే అత్యంత నిషిద్ధము.

సదైవ వాసనాత్యాగః శమోయమితి శబ్దితః।

నిగ్రహో బాహ్యవృత్తీనాం దమ ఇత్యభిధీయతే ॥

"ఎల్లవేళయందును వాసనను త్యజించుట 'శమము' అనబడును. బాహ్యేంద్రియ నిగ్రహము 'దమము' అనబడును."

లోకవాసన, దేహవాసన, శాస్త్రవాసన, వీనిని త్యజించి విషయముల వైపునకు పరుగెత్తు చిత్తమును నిగ్రహించు సామర్థ్యమును శమము అందురు. శ్రవణాది జ్ఞానేంద్రియములను వాగాది కర్మేంద్రియములను నిషిద్ధప్రవృత్తుల నుండి మరలించుట దమము అనబడును.

విషయేభ్యః పరా వృత్తిః పరమోపరతిర్హి సా।

సహనం సర్వ దుఃఖానాం తితిక్షా సా శుభా మతా ॥

"విషయములనుండి నివృత్తిని చెందుట శ్రేష్ఠమగు ఉపరతి. దుఃఖములను అన్నిటిని సహించుట శుభకరమగు తితక్ష."

నిగమాచార్య వాక్యేషు భక్తిః శ్రద్ధేతి విశ్రుతా।

చిత్తైకాగ్ర్యం తు సల్లక్ష్యే సమాధానమితి స్మృతమ్ ॥

"శ్రుతులయందును, సద్గురువుల వాక్యములయందును నమ్మకము 'శ్రద్ధ' అనబడును. సద్రూపమగు లక్ష్యమునందు చిత్తమును ఏకాగ్రముగా నుంచుట సమాపమగు లక్ష్యమునందు చిత్తమును ఏకాగ్రముగా నుంచుట 'సమాధానము' అనబడును."

వీని తరువాత వారు 'మముక్షుత్వ' లక్షణమును కూడ చెప్పిరి.

సంసార జన్మనిర్ముక్తిః కథం మే స్యాత్ కదా విధే।

ఇతి యా సుదృఢా బుద్ధిర్వక్తవ్యా సా మముక్షుతా ॥

"ఓ దైవమా! సంసారమను బంధమునుండి నాకు ముక్తి ఎట్లు కలుగును అను దృఢమగు భావము ముముక్షుత్వము."

సంసారబంధము అనగా జనన మరణాది దుఃఖములకు హేతుభూతమగు అవిద్య. అనిత్యమగుదానిని నిత్యమైనదిగను, అశుభ్రమగుదానిని శుభ్రమైనదిగను, దుఃఖమును సుఖముగను, అనాత్మను ఆత్మగను భావింపజేయునది అవిద్య అని యోగసూత్రములు చెప్పచున్నవి.

దేహేంద్రియాదులు అనిత్యములు. వానియందు నిత్యత్వమును గ్రహించుట అనిత్యములయందు నిత్యభావము. మలమూత్రాదులతో నిండిన అపవిత్రమగు శరీరము పవిత్రమైనదని తలచుట అపవిత్రమునందు పవిత్రభాగము.

దేహేంద్రియాదులు అనేకవిధములగు రోగములకు జన్మస్థానములు. అందుచే దుఃఖకరములు అయినను అవి సుఖమునిచ్చును అను తలంపు దుఃఖమునందు సుఖభావము. దేహేంద్రియాదులు అనాత్మ పదార్థములు అయినను 'నేనే అది' అను విపరీతిభావము కలుగును. ఇదియే అనాత్మయందు ఆత్మభావము.

అవిద్యాపదముచే ఇవి అన్నియును గ్రహించవలెను.

శ్రవణ, మనన, నిధిధ్యాసములనుగురించి శ్రుతి చెప్పచున్నది.

శ్రోతవ్యోమన్తవ్యో నిదిధ్యాసిత్వః ।

"ఆత్మను శ్రవణము చేయవలెను, మననము చేయవలెను, నిదిధ్యాసనము చేయవలెను."

"తత్త్వమసి" అను మహావాక్యముద్వారా "తత్" పదము యొక్కయు, "త్వం" పదముయొక్కయు అర్థమును శోధించుట ఎనిమిదవ సాధనము. నిదిధ్యాసనము యొక్క పరికార్యవస్థ సవికల్పసమాధి. సవికల్పసమాధియొక్క పరిపక్వావస్థ నిర్వకల్పసమాధి. నిర్వికల్పసమాధిద్వారా ఆవరణభంగము అగుటతో అపరోక్షజ్ఞానమగును.

"తత్త్వమసి", మహావాక్యముద్వారా "తత్" పదము యొక్కయు "త్వం" పదముయొక్కయు అర్థమును శోధించవలసిన అవసరమేమి అని ప్రశ్నించవచ్చును. ఈ శోధన అను ఎనిమిదవసాధనము శ్రవణమందే సమావేశమగును అని సమాధానము.

తత్త్వజ్ఞానము కలిగిన తరువాత మనుష్యునకు ప్రపంచము మిథ్య అను నిశ్చయము కలుగును. ముత్యపుచిప్ప అని తెలిసిన తరువాత ముత్యము అనునది సత్యము అనుభావము బాధించబడినట్లు ఈ మిథ్యాత్వజ్ఞానము కలిగిన తరువాత ప్రపంచమునందలి సత్యత్వభావము బాధించబడును. అట్లు బాధితమగు ప్రపంచమునందు మనస్సు ప్రవర్తించదు. ఈవిధముగ అంతర్బాహ్యప్రవృత్తులు లేని మనస్సు కాష్ఠరహితమగు అగ్నివలె తనమూలమునందు లయమును పొందును. శ్రుతికూడ చెప్పచున్నది.

యథా నిరిన్ధనో వహ్నిః స్వయోనావుపశ్యాతి ।

తద్వద్వృత్తి క్షయాచ్ఛిత్తం స్వయోనావుపశామ్యతి ॥

"కట్టెలు లేనినిప్ప తేజస్సామాన్యమగు కారణమునందు లయమగునటుల, అంతర్బాహ్య విషయములకు సంబంధించిన వృత్తులన్నియు నశించుటచే చిత్తము తన అధిష్ఠానమగు కారణమునందు లయమును పొందును." దీనిపేరే మనోనాశము. మనోనాశము, తత్త్వజ్ఞానము రెండును కార్యకారణసంబంధము కలవి.

మనోనాశము :- సువర్ణాదులవలె సావయవమునై కామాదివృత్తులనెడు పరిణామములు కల అంతఃకరణమున మనన రూపమును ఉండుటచే మనస్సు అనబడును. ఈమనస్సు సత్త్వ, రజస్, తమోగుణముల తత్వమున క్రమముగా సుఖ, దుఃఖ, మోహములనబడు మూడుధర్మములను కలిగియుండును. ఈ మూడు ధర్మములును మనస్సును ఆశ్రయించుకొని ఉండుటచేతనే ప్రతీతములగును. అనగా మనస్సునందు సత్త్వాదిత్రిగుణములకును రూపము సిద్ధించును. మనస్సు రాజస, తామస, వృత్తులను పొందుటచే స్థూలమగును. స్థూలమయిన మనస్సు ఆత్మసాక్షాత్కారమును పొందయోగ్యమైనది కాదు. ఏలనన ఆత్మ దుర్విజ్ఞేయము. అతి సూక్ష్మము. ఈ సూక్ష్మమగు ఆత్మను స్థూలమగు మనస్సు సాక్షాత్కరింప జేసికొనలేదు.

"దృశ్యతే త్వగ్ర్యయా బుద్ధ్యా సూక్ష్మయా సూక్ష్మదర్శిభిః"

ఆత్మసాక్షాత్కారము అతిసూక్ష్మమగు బుద్ధికి కలుగునని శ్రుతి చెప్పచున్నది. అందుచే ఆత్మసాక్షాత్కారమునకు సూక్ష్మమగు మనస్సు తప్పక అవసరము రాజస, తామస వృతులను నిరోధించుటచేతనే మనస్సు సూక్ష్మత్వమును పొందును. ఆ వృత్తులను నిరోధించి మనస్సును సూక్ష్మముగా చేయుటయే మనోనాశము.

మనోనాశమునుగురించి యోగవాశిష్ఠమున వశిష్ఠులు ఇట్లు చెప్పచున్నారు.

ద్వౌ క్రమౌ చిత్తనాశస్య యోగో జ్ఞానం చ రాఘవ ।
యోగస్త ద్వృత్తిరోధో హిజ్ఞానం సమ్యగవేక్షణమ్ ॥

"ఓ రాఘవ, బ్రహ్మసాక్షాత్కారమునకు ఉపయోగించునంత సూక్ష్మత్వమును పొందుట చిత్తనాశము. చిత్తనాశము రెండు విధముల కలుగును. 1. యోగము, 2. వివేకము. చిత్తవృత్తి నిరోధము యోగము. అన్నమయాది పంచకోశములనుండియు ప్రత్యగాత్మను విడదీసి చూచుట వివేకము.

చిత్తవృత్తినిరోధమును గురించి శంకరాచార్యులు ఇట్లు చెప్పిరి :-

యథా సువర్ణం పటుపాకశోధితం త్యక్త్వామలం స్వాత్మగుణం సమృచ్ఛతి ।
తథా మనః సత్త్వరజస్తమోమలం ధ్యానేన సంత్యజ్య సమేతి తత్త్వమ్ ॥

"క్షారరాదులచే బాగుగా శుద్ధిచేసిన సువర్ణము మురికిపోయి ఉజ్జ్వలత్వము అను తన గుణమును పొందునట్లు మనస్సు ధ్యానము ద్వారా సత్త్వ, రజస్తమోమలములు పోవుటచే బ్రహ్మతత్త్వమును పొందును."

వివేకజ్ఞానమును గురించి తైత్తిరీయోపనిషత్తు చెప్పచున్నది.

"స వా ఏషపురుషో2న్నరసమయః" "ఆ ఈ పురుషుడు అన్నరసమయుడు" అని ఆరంభించి,

"తస్మాద్వా ఏతస్మాదన్నరసమయాదన్యో2న్త రాత్మాప్రాణమయః" ఆకారణముచే ఆ అన్నరసమునకు అంతరాత్మ ప్రాణమయుడు అనియు. "అన్యో2న్తరాత్మా మనోమయః" "అతనికి కూడ అంతరాత్మ మనోమయుడు" అనియు, "అన్యో2న్తరాత్మా విజ్ఞాన మయః" "అతనికి కూడా అంతరాత్మ విజ్ఞానమయుడు" అనియు,"అన్యో2న్తరాత్మా22నన్దమయః" "ఆతనికికూడా అంతరాత్మ ఆనందమయుడు" అనియు చెప్పచున్నది. ఈ వాక్యముల తాత్పర్యము అన్నమయ, ప్రాణమయ, మనోమయ, విజ్ఞానమయ, ఆనందమయ కోశములను ఆత్మగా నంగీకరించమని కాదు. జిజ్ఞాసువునకు సోపానక్రమమున శుద్ధమగు ఆత్మను తెలుపుటయే.

ఈ విషయము కఠోపనిషత్తునందు చెప్పబడినది.

ఇన్ద్రియేభ్యః పరాః హ్యర్థాః అర్థేభ్యశ్చ పరం మనః।
మనసస్తు పరా బుద్ధిః బుద్ధేరాత్మా మహాన్ పరః॥
మహతః పరమవ్యక్త మవ్యక్తాత్పురుషః పరః।
పురుషాన్న పరం కించిత్సాకాష్ఠా సా పరా గతిః॥

"ఇంద్రియములకంటె విషయములు సూక్ష్మములు. (ఏలనన ఇంద్రియముల ప్రవృత్తి విషయములకు లోబడి వున్నది) విషయముల కంటె మనస్సు సూక్ష్మమయినది. మనస్సుకంటె బుద్ధి సూక్ష్మము. బుద్ధికంటె మహత్స్వరూపుడగు హిరణ్యగర్భుడు సూక్ష్మమైనవాడు. హిరణ్యగర్భునికంటె అవ్యాకృతము సూక్ష్మమయినది. అవ్యాకృతము కంటె ఆత్మ సూక్ష్మమయినది. ఆత్మకంటె సూక్ష్మమయినది వేరొకటి లేదు. అదియే పరమాధారము. ఆదియే పరమగతి. దానినే పొందవలెను."

ఈ విధముగా ఆత్మసాక్షాత్కారమునకు ధ్యానయోగము, వివేకము (సదసద్విచారము) ఈ రెండు సాధనములు అని తెలుచున్నది.

గీతయందుకూడ చెప్పబడినది.

యత్సాంఖ్యైః ప్రాప్యతే స్థానం తద్యోగైరపి గమ్యతే।
ఏవం సాంఖ్యం చ యోగం చ యః పశ్యతి స పశ్యతి॥

"సాంఖ్యముచే తెలియనగుస్థానమే యోగముచేతను కూడ తెలియనగును. సాంఖ్యము, యోగము రెండును ఒకటే అను విషయమును తెలిసికొనువాడు నిజమగు తత్త్వవేత్త.

సాంఖ్యమనగా సదసద్విచారము. సదసద్విచారమనగా ఆత్మవస్తు వివేచనచేయుట. ఆత్మవస్తువివేచనముచే లభించు స్థానమే యోగముద్వారా అనగా ధ్యానయోగము ద్వారా కలుగు అపరోక్ష జ్ఞానముచే లభించును.

– సశేషం

# అదృష్టం

సమిత్వాణి

మహాత్ములు సర్వజ్ఞులు కాబట్టి అనండి, జగద్గురువైన దత్తాత్రేయుని కృప అనండి, నిజంగా భారతావనిలో, ఈ పుణ్యభూమిలో జన్మించిన మనంత అదృష్టవంతులు లేరనే చెప్పుకోవాలి. నిజంగా ఈ నాటి మన సామాజిక పరిస్థితి అత దారుణంగా ఉంది. జీవితానికి ఒక దారి తెన్ను లేక, బాబా చెప్పినట్లు "పిడకలేరుకోవడం"లో ఇరుక్కు పోయింది జన బాహుళ్యం. మాస్టర్‌గారు అన్నట్లు "వీలైనంత అన్నాన్ని మలంగా మార్చడం, తనకూ సాటివారికీ దు:ఖాన్ని కలిగించుకోవడం" తప్పించి మరో వృత్తే లేనట్లు అనిపిస్తుంది. బ్రతికున్నన్నాళ్ళు సుఖంగా బ్రతుకుదాం అనే తపనలో పడి ఇటు సుఖాన్ని కోల్పోవడమే కాకుండా, జీవిత పరమార్థం వైపు కన్నెత్తైనా చూడకుండా కాలం గడిపి, వ్యక్తిగత, సమాజిక జీవితాలను సినిమా, సీరియల్స్, పబ్బులు, మొదలైన మత్తుమందులకు ధారపోసి జాతికే చేటు చేసుకునే పరిస్థితి ఏర్పడింది. పాశ్చాత్య నాగరికతకు భావదాస్యం ఒక వైపు మన యువతను పట్టి పీడిస్తుంటే, వారికి చక్కని ధర్మాన్ని బోధించాల్సిన విద్యావ్యవస్థ కుంటుబడి నడుస్తోంది. దీనంతటికీ తోడు అన్నిటికీ ఆయువుపట్టైన ఆధ్యాత్మిక విద్య కపట గురువుల చేతులలో నిత్యం మానభంగానికి గురి అవుతున్నది. మరి ఇంతటి విషమ పరిస్థితులలో ఉన్న మనం "అదృష్టవంతులం" అన్నానేమిటని ఆలోచిస్తున్నారా?

"అదృష్టం" అన్న పదానికి అర్థం "దృష్టము కానిది" (కనబడినది) అని. మన జీవితాలు, మన జాతి వైభవం, భవితవ్యం కళ్ళముందు కనబడుతున్నా చూడలేని మనం నిజంగా "అదృష్టవంతులమే".

అలా కాక సాధారణమైన అర్థం తీసుకున్నా ఇది సరిపోతుంది. మనకు పట్టిన దుస్థితిని మహనీయులు ముందే చూచారు కాబోలు, మనకు తరింపు మార్గం ఇంకాకనుమరుగు కాలేదు. గత కొన్ని వందల సంత్సరాలుగా అనేక మంది దివ్యపురుషులు, మహనీయులు మన దేశంలో తిరిగి తిరిగి అవతరిస్తూ మన సంస్కృతిని, అసలైన ఆధ్యాత్మిక నిధిని కాపాడుతూ వచ్చారు. ఆది శంకరులనుంచి గురురాఘవేంద్రుల వరకు, శ్రీపాద శ్రీవల్లభుల నుండి శిరిడీ సాయినాధుని వరకు, యోగి వేమన నుండి చివటం అమ్మ వరకు, చైతన్య మహాప్రభువు నుండి రామకృష్ణ పరమహంస వరకు ఎందరో మహనీయులు అవతరించి ఆదర్శాన్ని నిలిపారు. వివేకానందులు మొదలు మన గురుభరద్వాజుల వరకు ఎందరో మహనీయులు 150 సంవత్సరాలుగా ఈ సంపదను జనబాహుళ్యానికి వెదజల్లారు. వారే గనుక రాకుంటే, లేకుంటే మన గతి ఏమయ్యేది?

స్వతంత్రదినోత్సవాన్ని మనం జరుపుకునే ఆగస్టు నెలలోనే అవధూత వెంకయ్య స్వామి, శ్రీ తాజుద్దీన్ బాబా, రామకృష్ణ పరమహంస, గురురాఘవేంద్రులకు సంబంధించిన పుణ్య దినాలు ఉన్నాయి. మహనీయులందరూ మనం అవలంబించవలసిన కర్తవ్యాన్ని మనకు ఇప్పటికీ దర్శింపజేస్తున్నారు. వారి భక్తులను అనుగ్రహిస్తున్నారు. వీరే గనుక లేకుంటే మన సమాజం ఇంకెంత పాశవికంగా ఉండేదో ఊహించుకుంటేనే కలవరం కలుగుతుంది. వీరే గనుక లేకుంటే ప్రతిమనిషికీ పురుషార్థమైన సర్వతంత్ర-స్వతంత్రత్వం కలలో గూడా ఎవరికీ స్ఫురించేదికాదేమో!

ఈ అదృష్టాన్ని గుర్తించి గుర్తుంచుకున్నకొద్దీ మన కర్తవ్యం మనకు మరింత విశదమౌతుంది. ఆధ్యాత్మికతకు, ధర్మబద్ధమైన జీవితానికి బాట కానవస్తుంది. జాతికి భవితవ్యం ఇంకా ఉన్నదేమోనన్న ఆశ చిగురిస్తుంది. ఈ మహనీయుల దివ్య పరంపరే మన జాతికి శ్రీ రామ రక్ష, శ్రీ దత్త ప్రసాదం. అట్టి ప్రసాదాన్ని (అంటే వారి చరిత్రలను, బోధలను) శ్రద్ధతో సాధ్యమైనంత గ్రోలడమే మనందరి తక్షణ కర్తవ్యం. వారి కృపే మనందరి జీవితాలు కాలాగ్నిలో భస్మమవ్వకుండా కాపాడే రక్షాబంధనం అని గుర్తుచేస్తుంది ఈ నెలలోని "రాఖీ" పండుగ. నిజమైన స్వాతంత్ర్యం సాధ్యమేనని గుర్తుచేస్తుంది మన స్వతంత్రదినోత్సవం.

---

# శ్రీ భరద్వాజ ప్రేమామృతము



# శ్రీ భరద్వాజ లేఖామృతము

30/9

Dear Chy. Sulochana,

Baba bless you. నిన్ననే 3 సాయి పటములు, ఈ రోజు సాయి విభూతి పంపుతున్నాము. సాటివారికి సాయి గురించి తెలిపిన అదృష్టం నీది.

Roundings సరిగ జరగడం లేదు అన్నావు. ఒక్కసారి సాటి ఆడపిల్లలకు రాని ఎంతటి అవకాశం నీకొచ్చిందో గుర్తుతెచ్చుకో! జీవితంలో కాలాన్నంతటినీ సాధనకు వినియోగించుకునే అవకాశం అందరికీ రాదు, ఎల్లప్పుడూ రాదు. కనుక జాగ్రత్తగా చేస్తూ Silence Observe చెయ్యి. జపం, ధ్యానం, Roundings, పారాయణ, సాయి గూర్చి మాట్లాడడం మాత్రమే చెయ్యి.

విద్యానగర్లోనే బాగుందంటున్నావు. అది నిజమే అయినా ఇంటిదగ్గర నిన్నెప్పుడూ ఇక్కడే ఉండనివ్వక పోవడంవల్ల నీవెలా బాధ పడ్డావో గుర్తు చేసుకో! ఇంటి దగ్గర ఏమీ సాధన చేయాలనిపించక ఎలా బాధపడ్డావో! జీవితంలో ప్రతివారు తమకు లభ్యంకానిది ఎక్కువదని వాపోవడంలో దొరికిన దాన్ని సద్వినియోగించుకోలేకపోవడం చూస్తున్నాం. కనుక తృప్తి, సంతోషం కావాలి. అవి పరిస్థితులలో వుండవు. అవి కల మనస్సు ఎక్కడైనా, ఏ పరిస్థితిలోనైనా బాగుంటుంది. అవి లేని మనస్సు ఎంతమంచి పరిస్థితిలోనైనా అసంతృప్తి పడేందుకు కారణాలను వెతుకుతుంది. ఈ అవకాశం అటు సాయికృప వలన, నా ఆజ్ఞ వలన నీకొచ్చింది. దీన్ని సద్వినియోగం చేసుకోవడంలోనే మంచి ఉన్నది. కనుక తీవ్రంగా కృషి చెయ్యి. మళ్ళీ త్వరలో ఈ గడువైపోతుంది గదా! అప్పుడనుకొని ప్రయోజనముండదు. Course Complete సక్రమంగా చేయాలి.

పాప 'బాబా' 'తాత' అంటూ భజన చేస్తున్నది. పారాడుతున్నది. నుంచునే యత్నం చేస్తున్నది. అమ్మగారు, శ్రీదేవి క్షేమం. ఇటీవల హరిబాబు Shirdi వెళ్ళి 10 రోజులుండి వచ్చాడు. అంగడి చంద్రశేఖర్ సకుటుంబంగా వెళ్ళి వారంపైనుండి వచ్చాడు. 21 విజయదశమికి అన్నదానం ఏర్పాటు చేస్తున్నాం. వీలుంటే మందిర శంఖుస్థాపన చేయాలని యత్నం.

బాబా నిన్ను బాగా అనుగ్రహించుగాక. Shirdi లోవి గుర్తు తెచ్చుకొని ఆయనను ప్రార్థించు. అమ్మగారు ఆశీస్సులనీ శ్రీదేవి అడిగినట్లు చెప్పమన్నారు.

ఇట్లు
ఆశీస్సులతో
భరద్వాజ.


చదవండి! **భగవాన్ శ్రీ భరద్వాజ** చదివించండీ!!

**రచన: శ్రీమతి శ్రీదేవి**

వెల : రూ।। 125-00 లు

ప్రతులు:- **శ్రీ గురుపాదుకా పబ్లికేషన్స్,**

c/o, **Sri Manga Bharadwaja Trust,**
Bhakta Nivas, 12-1-170/46P, Hanuman Nagar,
Jaipuri Colony, Nagole, Hyderabad - 68
Phone : 040-20063300

**Send DD in favour of "Sri Manga Bharadwaja Trust (Publications)", payable at Hyderabad OR Ongole**

# మహోన్నతమైన సమన్వయం

- ఆచార్య ఎక్కిరాల భరద్వాజ

దేశంలో నలుమూలలా తరచుగా మత కలహాలు తలెత్తుతున్న ఈ కాలంలో సర్వమతాలకూ గల సామరస్యాన్ని వెలికితెచ్చిన కబీరు, గురునానక్, రామకృష్ణ పరమహంసలవలె శ్రీసాయిబాబా కూడ మరింత సమన్వయ రూపంగా భూమిపై అవతరించారు. అయినప్పటికీ సనాతన ధర్మానికి, ఇస్లామ్‌కూ గల సామరస్యాన్ని కొంచెం లోతుగా పరిశీలిస్తేనేగానీ సాయి బోధించవలసిన సామరస్యం చక్కగా బోధపడదు.

సనాతన ధర్మానికి వేదం మూలమయితే ఇస్లాముకు ఖురాను మూలం. ఒక విధంగా చూస్తే ఆ రెండూ అపౌరుషేయాలే. తపోనిష్టలో అతీంద్రియావస్థను చేరిన ఋషులద్వారా ప్రకటమైన భగవద్వచనమే భగవంతుని వాణియైన వేదాలు. ఖురానుకూడా నిరక్షరాస్యుడైన మొహమ్మద్ నోటివెంట వెలువడిన నిర్దుష్టము, విశేషమూ అయిన కవితయే. వేదమంత్రం వంటిది ఒక్కదానిని గూడా తరువాత మరే మహాకవి వ్రాయలేకపోయినట్లే ఖురానులోని వాణివంటిది మరే కవి కోకిల కంఠ స్వరంలోనూ స్పందించలేదు. శ్రోత్రియుల పఠనమాత్రం చేతనే ఆ రెండు మూలగ్రంథాలు నాలుగు పురుషార్థాలనూ ప్రసాదించగలవని ఆ రెండు సాంప్రదాయాలూ చెబుతాయి.

ఖురాన్‌లో "ప్రతిదేశానికీ ఒక ప్రవక్త నియమింపబడ్డాడు" (8:48) అని, అలా ప్రవక్తలను పంపని దేశమే లేదని (38:24) చెప్పబడడంచేత భేదాలను కూడ దైవసందేశంగా ఖురాన్ ఆమోదించినట్లే అయింది. ప్రతిజాతికి వారినియమిత ప్రవక్తద్వారా వారి భాషలో దివ్యగ్రంథం ప్రసాదించబడినదని, కనుక ప్రపంచంలోని అందరు ప్రవక్తలను సర్వులూ గౌరవించవలసినదేనని గూడ 11:285 లో స్పష్టంగా చెప్పబడింది. ఆ ప్రవక్తల మధ్యగాని, ఆయా సద్గ్రంథాల మధ్యనగాని తానెట్టి భేదము చూడ్డంలేదని గూడ ఆ గ్రంథం చెబుతుంది. ఆయా గ్రంథాలలోని సత్యాలను ధృవపరచడానికే ఖురాను గ్రంథాన్ని ఆవిర్భవింపజేశామని గూడా అల్లాహ్ చెపుతారు.

ఏమైన సామాన్యంగా ప్రతి ఒక్కరూ తామేదో ఒక మతానికి చెందినవారమని తలుస్తారు. ప్రతి ఒక్కరు తమ మతమే సత్యమైనదని, మిగిలినవి నరకానికి బాటలని నమ్మి సాటివారందరూ తమ మతాన్నే స్వీకరించాలని తలుస్తారు. ఇందువలన మత ద్వేషాలు, కలహాలు సంభవిస్తున్నాయి. సమస్త అనర్థాలకూ మతమే మూలమన్న వాదం బలపడుతున్నది. ప్రపంచమంతటికీ ఒకే విజ్ఞాన శాస్త్రముండగా పారమార్థిక జీవితంలో మానవాళికి పరస్పర విరుద్ధమైన మతాలు ఇన్ని వుండడం హాస్యాస్పదంగా తోస్తున్నది.

సకల సృష్టికీ తండ్రి ఆ భగవంతుడే. తండ్రి ధర్మాన్ననుసరించి ఆయన సర్వులకూ తిండి, వెలుగు, గాలి, నివాసస్తలమూ ప్రసాదించాడు. సత్యాన్నరసి తెలుసుకోగల మేధాశక్తి, మనకు ఉత్తమ జీవిత విధానం తెలిపే దివ్యపురుషులను అనుగ్రహించాడు. అటువంటప్పుడు "నా మతమే సత్యమైనది, మిగిలినవన్నీ తుచ్ఛమైనవే" అంటే ప్రేమమయుడు, సర్వజ్ఞుడు అయిన భగవంతుణ్ణి మానవమాత్రుడికంటే హీనుడుగా తలచినట్లేకదా! అలా అనేవారికి భగవంతుడు ప్రేమమయుడన్న నమ్మకం లేదన్నమాట. అట్టివారికి మత ప్రచారంచేసే హక్కు లేదన్నమాట. తన బిడ్డలలో కొందరికి మాత్రం శాశ్వత సుఖానికి బాటచూపి, మిగిలిన బిడ్డలను శాశ్వత నరకాగ్ని పాలయ్యేలా చేసేవాడు మానవాధమునికంటే హీనుడు, అసలైన సైతానూ అవుతాడు గాని ప్రేమమయుడైన భగవంతుడెలా అవుతాడు?

భగవంతుడు సర్వజ్ఞుడు. ఏ జీవి ఏ మతానికి చెందాలో ఆయనకు తెలుసు. అది మరచి అందర్నీ తన మతంలోకే మార్చాలని తలచేవారు భగవంతుని అజ్ఞానాన్ని సవరింపజూస్తున్నారన్నమాట. ఇది విశ్వాసమా?

ఒక ముస్లిం మత గురువు శిరిడీలో శ్రీసాయిబాబా నివసించిన మసీదులో హిందువులు కొనసాగించిన పూజలు చూసి సాయితో "వాళ్ళనలా వారించకుండా ముస్లింవైన నీవే మన మత ధర్మాలను ఉల్లంఘిస్తున్నావు. నిన్ను అల్లాహ్ సహించడు" అన్నాడు. సాయి ఉగ్రులై, "నువ్వా నిజమైన ముస్లింవి? నీకు సరిగ్గా నమాజు చేయటం తెలుసా? నీకు 'షరియత్' (ఇస్లాం ధర్మాలు) తెలుసా? ఖురాన్‌లో ముస్లింలు మాత్రమే అల్లాహ్‌చేత సృష్టించబడ్డారని వున్నదా? తక్కిన వారిని అల్లాహ్ ఎవరికైనా జీతానికి అప్పగించారా? జనన మరణాలు అందరికీ సమానమేకదా! నిజమైన "ఇస్లాం" ధర్మాలు నాకు తెలుసు. భగవంతుని శక్తి ఋజువుపరచగలవాడే ముస్లిమ్!" అన్నారు. ఆ మత గురువు సాయంత్రం వరకు మసీదు ముంగిట తిరిగి – మరి ఏ అనుభవాన్ని పొందాడో ఏమో – బాబాకు ప్రణమిల్లి, తన అజ్ఞానాన్ని మన్నించమని ప్రార్థించాడు. సాయి అతనిని నాలుగు రోజులు తమ సన్నిధిలో వుంచుకొని ఆశీర్వదించి పంపారు.

ఒక పఠాన్ ఒకరాత్రి చావడిలో సాయిని సమీపించి, అక్కడ నిద్రిస్తున్న హిందువులను చూపుతూ, "వీళ్ళు ఇక్కడ మన మతాన్నపవిత్రం చేస్తున్నారు. మీరనుమతిస్తే వీరినిప్పుడే ఖతం చేస్తాను" అన్నాడు. దానికి బాబా శాంతంగా, "ఇందులో తప్పు ఏదైనా వుంటే అది నాది. వారందరినీ చంపేకంటే నన్నే చంపితే సమస్య వుండదు" అన్నారు. పఠాన్ కళ్ళు తెరిచాడు.

మరొక ఫకీరు హిందువులను ఏదో విధంగా ముస్లింలుగా మార్చడమొక్కటే మార్గమని సాయి మసీదులో లేని సమయం చూచి మసీదులోని మంచినీటి కుండలలో తాను తాగిన నీళ్ళను కలిపాడు – గప్‌చిప్‌గా. హృదయపరివర్తనతో తప్ప మతం మార్చుకోవటం అర్థంలేదని ఆ మూర్ఖుడికి తెలియదు. ఇంతలో సాయి వచ్చి ఆ నీళ్ళను పారబోసి కుండలను పగులకొట్టి పెద్దగా తిట్టనారంభించారు.

ఒకరోజు బడేబాబా ఒక హిందూ యువకుని ముస్లింగా మార్చి బాబావద్దకు తీసుకొచ్చి సగర్వంగా, "బాబా, ఇతనిని మన ఇస్లాంలోకి మార్చాను" అన్నాడు. బాబా ఆ యువకుణ్ణి చెంతకు పిలిచి, లాగి చెంపమీద కొట్టి, "అబ్బను మార్చుకుంటావట్రా, తుచ్ఛుడా?" అన్నారు. సాయికొట్టిన ఆ చెంపదెబ్బ ఆ యువకుడికే కాదు. సంఘంలో కరుడు కట్టిన మత మౌఢ్యానికే తగులుతుందా చెంపపెట్టు.

భగవంతుడు సర్వశక్తిమంతుడు. ఇప్పుడున్న మతాలలో ఒక్కటే సత్యమైతే, అందరూ దానినే స్వీకరించాలని ఆయన సంకల్పమైతే ఆయనెప్పుడో మానవులందరకూ ఒకే మతాన్ని ప్రసాదించి వుండేవాడు. ఈ మాట ఖురాన్‌లో అల్లాహ్ పలుసార్లు అంటారు గూడ! కాని వాస్తవమిందుకు భిన్నంగా వున్నది. సృష్టి భగవంతుని రచనే అయితే ఇన్ని మతాలుండాలన్నది ఆయన సంకల్పమన్నమాట. కనుక అన్ని మతాలూ ఆయన ప్రసాదించినవేనని, ఇతర మతస్థులు భగవంతుని సాటి బిడ్డలనీ ప్రేమతో జీవించడమే అసలైన జీవితం.

ఈ రెండు కారణాల దృష్ట్యా శ్రీ సద్గురు సాయినాథుని అవతరణ చరిత్రలో అద్వితీయము, విశేషమైన ప్రాధాన్యత కల్గియున్నది. ఆయనలో అన్ని మతాలకూ మూలమైన సనాతన ఆధ్యాత్మికతత్వ అవతరించింది. అందుకనే ఆయనలో సర్వమతాలకూ మహోన్నతమైన సమన్వయం కనబడుతుంది.

---

# Donations List

## Annadanam List

| | | |
|---|---|---|
| 1. S.Anjali Devi | Hyderabad | 1500.00 |
| 2. G. Mallikarjuna Rao | Errampally(W.G) | 1350.00 |
| 3. M. Jyothy Raghav Raju | Gudur | 1343.00 |

## School List

| | | |
|---|---|---|
| 1. G. Brahmaiah | Chirala | 500.00 |

## General Donation

| | | |
|---|---|---|
| 1. G.R. Viswanath | Hyderabad | 8000.00 |
| 2. B. Kalyani | Visakapatnam | 500.00 |
| 3. V.Krishna | Hyderabad | 1000.00 |
| 4. R.Durga lakshmi | Visakapatnam | 1000.00 |
| 5. G.R. Viswanath | Hyderabad | 9800.00 |
| 6. G.N. Raju | Ballari | 1500.00 |
| 7. G. Seetha Mahalakshmi | Macharla | 505.00 |
| 8. B. Deepika | Hyderabad | 1001.00 |
| 9. Late Dasari Anasuya | Hyderabad | 1001.00 |
| 10.Mahesh Reddy | Hyderabad | 1001.00 |
| 11.S. Malla Reddy Vasantha | Hyderabad | 501.00 |

---

జై సాయి మాస్టర్ !!

ప్రియ గురు బంధువులారా! జగద్గురు శ్రీ సాయిమాస్టర్ ఆధ్యాత్మిక సేవలనందించడానికి, దివ్యజనని అలివేలుమంగమ్మ భరద్వాజుల ఆశీస్సులతో 'శ్రీ మంగ భరద్వాజ ట్రస్ట్' స్థాపించబడినది. సాయిమాస్టర్ భక్తులు, జిజ్ఞాసువులు-పుస్తకములు, ఫోటోలు మొదలగు వాటికొరకుగాని, విరాళములు మరియు Magazine Subscriptions మొదలగు అన్ని విషయములకు ఇకనుండి ఈ క్రింది అడ్రసును సంప్రదించగలరు. D.D.లు, M.O.లు కూడా ఈ క్రింది అడ్రసుకు పంపించగలరు.

**Sri Manga Bharadwaja Trust,**
Bhakta Nivas, 12-1-170/46P, Hanuman Nagar, Jaipuri Colony, Nagole, Hyderabad - 68
Phone :040-20063300

**పూజ్య శ్రీ సాయిమాస్టర్ సేవాభిలాషులు యీ క్రింది చిరునామాలకు విరాళాలర్పించి తరించగలరు.**

**Magazine** మరియు **General Donations** ను **"Sri Manga Bharadwaja Trust"**, payable at Hyderabad or Ongole పేరుపై M.O., D.D.ల ద్వారా పంపగలరు

**Annadanam Donations** ను **"Sri Manga Bharadwaja Trust (Sai Master)"**, payable at Hyderabad or Ongole పేరుపై M.O., D.D.ల ద్వారా పంపగలరు

**Ashramam Donations** ను **"Sri Manga Bharadwaja Trust (Peace Foundation)"**, payable at Hyderabad or Ongole పేరుపై M.O., D.D.ల్వారా పంపగలరు

**Books order** ను **"Sri Manga Bharadwaja Trust (Publications)"**, payable at Hyderabad or Ongole పేరుపై M.O., D.D.ల ద్వారా పంపగలరు

పరమ పూజ్య ఆచార్య శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టరుగారిచే రచించబడిన అపూర్వ ఆధ్యాత్మిక వైజ్ఞానిక గ్రంథములు

| | |
|---|---|
| శ్రీ సాయి లీలామృతం-శ్రీ గురు చరిత్ర | 200-00 |
| శ్రీ సాయిబాబా జీవిత చరిత్ర | 90-00 |
| శ్రీ సాయి లీలామృతము | 70-00 |
| శ్రీ గురు చరిత్ర | 70-00 |
| శ్రీ సాయి సన్నిధి | 75-00 |
| శ్రీ సాయి మాస్టర్ ప్రవచనములు | 75-00 |
| శ్రీ సాయినాథ ప్రబోధామృతము | 50-00 |
| సాయినాథ పూజ | 20-00 |
| సాయినాథ స్థవనమంజరి | 5-00 |
| శిరిడీ ఆరతులు | 6-00 |
| సాయిబాబాను సేవించడమెందుకు | 5-00 |
| సత్సంగము-భజన | 5-00 |
| శిరిడీ క్షేత్ర సందర్శనము | 15-00 |
| విజ్ఞాన వీచికలు | 50-00 |
| పరిప్రశ్న | 40-00 |
| మతమెందుకు? | 30-00 |
| ఏది నిజం? | 30-00 |
| ధ్యానయోగ సర్వస్వం | 40-00 |
| బుద్ధధ్యాన హృదయం | 30-00 |
| దత్తావతార మహత్యం | 40-00 |
| సంహితాయన గురు ద్విసాహస్రి | 80-00 |
| పురుషసూక్త రహస్యం | 30-00 |
| సాయిసూక్తి-ఆచార్యవాణి | 5-00 |
| శ్రీ పాకలపాటి గురువుగారు | 45-00 |
| అవధూత శ్రీ చీరాల స్వామి | 25-00 |
| అవధూత శ్రీ వెంకయ్యస్వామి | 40-00 |
| శ్రీ ఆనందమాయి అమ్మ | 30-00 |
| టిబెట్ యోగి మిలారేపా చరిత్ర | 45-00 |
| శ్రీ హజరత్ తాజుద్దీన్ బాబా చరిత్ర | 35-00 |
| స్వామి సమర్థ (అక్కల్కోట స్వామి) | 40-00 |

## ఇతర ప్రచురణలు

| | |
|---|---|
| మహాత్ముల ముద్దుబిడ్డడు | 55-00 |
| అవధూత చివటం అమ్మ | 40-00 |
| శ్రీ సిద్ధారూఢ స్వామి చరిత్ర | 40-00 |
| శ్రీ సాయి మాస్టర్ స్మృతులు | 75-00 |
| మరో నందదీపం | 55-00 |
| ఆచార్య అమృత లేఖావళి | 40-00 |
| భగవాన్ శ్రీ భరద్వాజ | 125-00 |

## BOOKS IN ENGLISH

| | |
|---|---|
| Sai Baba The Master | 110-00 |
| Guru Charitra | 70-00 |
| Supreme Master (Swami Samartha) | 60-00 |
| Sai Baba and His Teachings | 60-00 |
| Life and Teachings of Hazarat Tajuddin Baba | 60-00 |

## BOOKS IN OTHER LANGUAGES

| | |
|---|---|
| Sadguru Sai Baba (Hindi) | 100-00 |
| Sai Leelamrutham (Kannada) | 80-00 |
| Sai Baba Jeevitha Charitham(Malayalam) | 90-00 |
| Sai Baba Leelamrutham (Tamil) | 80-00 |
| Sri Guru Charitra (Hindi) | 50-00 |
| Sri Guru Chraitra (Kannada) | 99-00 |
| Shirdi Arathi (Tamil) | 6-00 |
| Stavana Manjari (Tamil) | 3-00 |

SRI GURUPADUKA PUBLICATIONS
c/o, **Sri Manga Bharadwaja Trust,**
Bhakta Nivas, 12-1-170/46P, Hanuman Nagar,
Jaipuri Colony, Nagole, Hyderabad - 68
Phone : 040-20063300

**Send DD in favour of "Sri Manga Bharadwaja Trust (Publications)", payable at Hyderabad OR Ongole**